


ఎర్రబోడుతండా వద్ద నిమ్మ(వెదుళ్ల) వాగు నుంచి వైరా రిజర్వాయర్‌కు వస్తున్న గోదావరి జలాలు

జల స్వప్నం సాకారం

ఫలించిన 16నెలల భగీరథ యత్నం




ఎన్నెస్పీ కాల్వలో వెనక్కు ప్రవహిస్తున్న గోదావరి జలాలు

6

జల స్వప్నం సాకారమైంది. సుమారు 16నెలల భగీరథ యత్నం ఫలించింది. ఎట్టకేలకు గోదారమ్మ.. కృష్ణమ్మను తాకింది. దాదాపు 145కిలోమీటర్లు ప్రయాణం చేసిన గోదారమ్మ.. వైరా వద్ద కృష్ణమ్మ ఒడిలో కలిసింది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుదల, కృషితో గోదావరి జలాలు నాగార్జున సాగర్ ఆయకట్టుకు చేరాయి. గోదావరి జలాలను వైరాకు తీసుకొచ్చే ప్రయత్నంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ కూడా తమవంతు భూమిక పోషించారు. రైతన్నల ఏళ్లనాటి కలైన గోదావరి జలాల అనుసంధాన ప్రక్రియకు ఓ రూపమిచ్చారు. దీంతో కృష్ణా ఆయకట్టు రైతుల్లో ఆనందం పరవళ్లు తొక్కుతోంది.

- కృష్ణమ్మను తాకిన గోదావరి
- 145 కిలోమీటర్లు ప్రవహించి.. ఏన్కూరు మండలం ఎర్రబోడుతండా వద్ద ఎన్నెస్పీకి అనుసంధానం

వైరా, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లాలోని సాగుభూములు గోదావరి జలాలతో తడిపేందుకు యుద్ధప్రాతిపదికన సీతారామ ప్రాజెక్టు లింక్ కెనాల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దానిలో భాగంగానే గతేడాది మార్చి 13న వైరాలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏన్కూరు మండలంలో రాజీవ్ లింక్ కెనాల్‌కు శంకుస్థాపన చేశారు. అదే ఏడాది ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీతారామ ప్రాజెక్టు నుంచి గోదావరి జలాల విడుదలను ప్రారంభించారు. వైరా రిజర్వాయర్, లంకాసాగర్ ఆయకట్టుతో పాటు జూలూరుపాడు, ఏన్కూరు మండలాల్లోని ఆయకట్టుకు సాగునీటి సరఫరాకు 1,800క్యూసెక్కుల (మిగతా 6వ పేజీలో)



గత ఏడాది ఆగస్టులో వైరా రిజర్వాయర్ జలాలకు నమస్కరిస్తున్న మంత్రి తుమ్మల (ఫైల్)

రూ.99కోట్లతో రాజీవ్ లింక్ కెనాల్..

సీతారామ ప్రాజెక్టు కాలువ వందో కిలోమీటర్ అయిన వైరా నియోజక వర్గంలోని జూలూరుపాడు మండలం వినోభానగర్ నుంచి దాదాపు 8కిలోమీటర్ల కాల్వను ఏన్కూరు మండలంలోని ఎన్నెస్పీ 21మెయిన్ బ్రాంచ్ కెనాల్ 52వ కిలోమీటర్ సమీపంలో యూటీ వద్ద లింక్ చేశారు. 1,800క్యూసెక్కుల నీటి సామర్థ్యంతో ఈ కాలువను నిర్మించారు. లింక్ కాలువ ద్వారా జూలూరుపాడు మండలంలోని జూలూరుపాడు, వినోభానగర్, ఏన్కూరు మండలంలోని ఇమామ్‌నగర్, రేపల్లెవాడ, నాచారం, ఏన్కూరు తదితర గ్రామాల రైతులకు చెందిన ఏడువేల ఎకరాలకు సాగునీరు లభిస్తుంది. అలాగే వైరా, లంకాసాగర్ రిజర్వాయర్లు, ఎన్నెస్పీ ఆయకట్టు మొత్తం 1.25లక్షల ఎకరాలకు గోదావరి జలాలను సరఫరా చేసేందుకు ఈ రాజీవ్ లింక్ కెనాల్‌ను నిర్మించారు. సీతారామ ప్రధాన కాలువ కిలోమీటర్ 100.225వద్ద సర్‌ప్లస్ రెగ్యులేటర్ నిర్మించి రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా ఎన్నెస్పీ కాల్వకు అనుసంధానం చేశారు.

గిరిజన సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళికలు

- భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్
- ఆదిలాబాద్ గిరిజన బృందానికి పలు పథకాలు, కార్యక్రమాల గురించి వివరణ
- జూలూరుపాడు మండలంలోనూ పీవో పర్యటన



జూలూరుపాడు మండలం పడమటనర్సాపురంలో గిరిజన ఆశ్రమ బాలికలతో మాట్లాడుతున్న పీవో రాహుల్

భద్రాచలం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మారుమూల ప్రాంతాల్లోని కొండరెడ్ల గిరిజన సంక్షేమానికి అన్ని మౌలిక వసతులు కల్పించి వారి జీవనోపాధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ఐటీడీఏ నుంచి వచ్చిన గిరిజన బృందంతో పీవో రాహుల్ గిరిజన తెగకు గ్రామాలు, ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి (మిగతా 7వ పేజీలో)



కల్లూరు మండలంలోని ఎన్నెస్పీ చివరి ఆయకట్టులో వర్షాభావంతో నెర్రెలిచ్చిన వరి

ఇంకా వర్షాభావమే!

- ఉమ్మడి జిల్లాలో వానల్లేక ఎండుతున్న పంటలు
- వర్షం కోసం రైతుల ఎదురుచూపు
- అటు గోదావరి.. ఇటు సాగర్ నీటి రాకతో కొంత ఉపశమనం

ఖమ్మం, జూలై 15 (ఆంధ్రజ్యోతిప్రతినిధి) : కాస్తో.. కూస్తో వర్షాలు కురుస్తున్నా.. ఉమ్మడి జిల్లాను ఇంకా వర్షాభావ పరిస్థితులే వెంటాడుతున్నాయి. ప్రతీరోజు రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురు చూడడం.. తీరా చూస్తే వర్షం పడకపోవడంతో నిరాశ చెందుతున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వేసిన పంటలు నీరు లేక ఎండిపోతున్నాయి. మరోవైపు ఎండలూ వేసవి కాలంలో లాగా మండుతున్నాయి. అటు వరినారుమళ్లు, పొలాల్లో వరి కరివేదలో చల్లిన రైతులు నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మొక్కజొన్న, పత్తి, కంది, పెసర వంటి పంటలు ఎండలకు ఎండుమొహం పడుతున్నాయి. ఇదే సమయంలో ఎండలు కూడా మండుతుండడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఖమ్మంజిల్లా పరిధిలో జూన్‌లో 124.6మి.మీ. సాధారణ వర్షపాతానికి గాను 123.9మి.మీ. పడింది. గతేడాది ఇదే జూన్‌లో 197.8మి.మీ. వర్షపాతం కురిసింది. జూలైలో 249.6మి.మీ. వర్షపాతానికి గాను ఇప్పటి వరకు 83.0మి.మీ. వర్షపాతం పడగా.. గతేడాది జూలైలో 303.2మి.మీ.వర్షపాతం కురిసింది. దీంతో ప్రస్తుతం సాగుకు కష్టకాలం నెలకొంది. జిల్లాలో ఇప్పటి వరకు 3లక్షల90వేల ఎకరాల్లో రైతులు పంటలు వేశారు. వాస్తవానికి 6లక్షల34వేల ఎకరాల్లో రైతులు పంటలు వేయాలి. కానీ వర్షాభావం కారణంగా ఇప్పటి వరకు వరి 2లక్షల95వేల ఎకరాలకు గాను 62వేల ఎకరాల్లో మాత్రమే నాట్లను వెదజల్లే పద్ధతిలో వేశారు. మొక్కజొన్న 6135 ఎకరాలకు గాను 821 ఎకరాలు, పత్తి 2.20 లక్షల ఎకరాలుగాను 2.2లక్షల ఎకరాలు, చెరుకు 986 ఎకరాలకుగాను 330 ఎకరాలు, మినుము 1,165 ఎకరాలకు గాను 21ఎకరాలు, పెసర 17790 ఎకరాలకు గాను 12147ఎకరాలు వేశారు. ఇక కంది పరిస్థితి మరీ దారుణం. 654 ఎకరాలకు గాను ఇప్పటివరకు ఒక్క ఎకరం కూడా రైతులు వేయలేదు. మిర్చి 64వేల ఎకరాలకుగాను 390 ఎకరాలలో వేశారు. కూరగాయలు 242 ఎకరాలకుగాను 60 ఎకరాల్లో వేశారు. మొత్తం 6.34 లక్షల ఎకరాలకుగాను 3.90లక్షల ఎకరాల్లో వేశారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా తీవ్ర వర్షాభావ పరిస్థితి నెలకొంది. జూన్‌లో 136.1మి.మీ.కు గాను 134.4మి.మీ, జూలైలో ఇప్పటివరకు 302.5మి.మీ.కురవాల్సి ఉండగా 135.7మి.మీ మాత్రమే వర్షపాతం పడింది. జిల్లాలో అన్ని మండలాల్లోనూ వర్షాభావ పరిస్థితి నెలకొంది. పత్తి2లక్షల8వేల ఎకరాలు, వరి 12817 ఎకరాలు, కంది 50 ఎకరాలు, మొక్కజొన్న 80367ఎకరాలు, పెసర 280 ఎకరాలు, ఇతర పంటలు 9వేల ఎకరాలలో రైతులు వేశారు. ప్రస్తుత వర్షాభావంతో వేసిన పంటలకు సైతం నీటి కోసం రైతులు ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో అన్నదాతలు వరుణుడి పైనే కొండంత ఆశలు పెట్టుకున్నారు.

గోదావరి కొత్తగా పరవళ్లు

జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఏన్కూరు లింక్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్‌కు, సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు సస్యశ్యామలం చేస్తున్నాయి. గోదావరి నీటిని కృష్ణా ఆయకట్టుకు వినియోగించడంతో ప్రస్తుతం (మిగతా 6వ పేజీలో)



శిక్షణలో పాల్గొన్న అధికారులు

ఓటరు జాబితాలపై ఎంపీడీవోలకు శిక్షణ

ఖమ్మం కలెక్టరేట్, జూలై 15 (ఆంధ్ర జ్యోతి): త్వరలో నిర్వహిం చనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటర్ల జాబితాల ఆధుని కీకరణ, పోలింగ్ కేంద్రాలు, పోల్ మేనే జ్మెంట్ తదితర అంశాలపై పంచా యతీరాజ్ అధికారులకు ఒక రోజు శిక్షణ నిర్వహిం చారు. టీపోల్ సాఫ్ట్‌వేర్‌లో ఓటర్ల జాబితాలో తప్పొపులను గుర్తించడం సమస్యలను గుర్తిండచం, వాటి పరిష్కారం తదితర అంశాలపై శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో దీక్షరైనా, డిప్యూటీ సీఈవో నాగ పద్మజ, డీపీవో ఆశాలత, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

రేపు ఇల్లెందులో సీతక్క సభ

మహిళా శక్తి సంఘాలతో సమావేశం కానున్న మంత్రి 7

వైకల్య వేదన నుంచి..



చెక్కులు అందజేస్తున్న టీఎంసీ, బ్యాంకు మెనేజరు

- స్వావలంబన దిశగా దివ్యాంగుల అడుగులు
- రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక చేయూత
- దివ్యాంగులతో స్వయం సహాయక సంఘాల ఏర్పాటు
- మెప్మా పరిధిలో ఖమ్మం జిల్లాలో యూనిట్ల నిర్మాణం
- ఇప్పటికే 50సంఘాలకు రూ.50లక్షల బ్యాంకు రుణాలు



సమావేశమైన దివ్యాంగుల స్వయం సహాయక సంఘం సభ్యులు

ఖమ్మం సంక్షేమ విభాగం, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : వైకల్య వేదన నుంచి స్వావలంబన దిశగా ఆర్థిక అడుగులు వేస్తున్నారు ఖమ్మం జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో గల దివ్యాంగులు. గత ప్రభుత్వాలు దివ్యాంగులకు ఆసరా పింఛన్లతో పాటు వారికి కావాల్సిన పరికరాలు, వాహనాలను మాత్రమే పంపిణీ చేయగా.. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులను ఆర్థికంగా ప్రోత్సహిస్తోంది. వారు కేవలం ఇళ్లకే పరిమితం కాకుండా పోటీ ప్రపంచంలో వారి సత్తాను బయటకు తీసి పరుగులు పెట్టించాలని కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే ఖమ్మం జిల్లాలోని ఖమ్మం నగర పాలక సంస్థ, మధిర, సత్తుపల్లి, వైరా, కల్లూరు, ఏదులాపురం మున్సిపాలిటీల్లో దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి.. మెప్మా ఆధ్వర్యంలో బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహించి ఆర్థిక చేయూతను అందిస్తున్నాయి. ఐదుగురు సభ్యులు కలిసి ఒక సంఘంగా ఏర్పడితే తొలి విడతగా మెప్మా ద్వారా బ్యాంకులు ఒక్కో దివ్యాంగుడికి రూ.20వేల చొప్పున రూ. 1లక్ష అందిస్తున్నాయి. వాటిని సకాలంలో చెల్లించి యూనిట్ల నిర్వహణ సక్రమంగా ఉంటే.. తర్వాత రూ. 3లక్షలు ఇవ్వనున్నారు. ఇలా దశల వారీగా రుణాల పెంపు జరగనుంది.

సదరం గుర్తింపు ఆధారంగా సంఘాలు

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వైకల్య ధ్రువీకరణ పత్రాలు కలిగిన దివ్యాంగులకు ప్రభుత్వం ప్రతీ నెల ఆసరా పింఛన్లను అందిస్తోంది. అయితే దివ్యాంగుల స్వయం సహాయక సంఘంలో సభ్యులుగా చేరేందుకు సదరం ఐడీ (గుర్తింపు నెంబర్) ను ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుంటుంది. ఒకే ప్రాంతం, గ్రామం, వీధిలోని ఐదుగురు సభ్యులు కలిసి ఒక సంఘంగా ఏర్పాటు చేసుకుంటే.. వారికి మెప్మా ద్వారా బ్యాంకులు రుణాలను అందిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 100 రోజుల కార్యాచరణలో దివ్యాంగుల సంఘాల ఏర్పాటు నుంచి రుణాల మంజూరు వరకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నాయి. ఇందులో భాగంగానే ఇటీవలే ఖమ్మం నగరంలో 30 సంఘాలు, మధిరలో 4 సంఘాలు, సత్తుపల్లిలో 15 సంఘాలు, వైరాలో 1 దివ్యాంగుల సంఘాలు ఏర్పాటు జరిగాయి. మెప్మా పరిధిలో 50 సంఘాల ఏర్పాటు జరగ్గా.. వారికి ఒక్కో సంఘానికి రూ.1 లక్ష చొప్పున తొలిసారిగా రుణాల మంజూరు కూడా జరిగింది. మొత్తమ్మీద ఇప్పటికే 50 దివ్యాంగ సంఘాలకు రూ.50లక్షల బ్యాంకు రుణాలు అందజేశాం.

40శాతం వైకల్యం ధ్రువీకరణ ఉంటే చాలు

గుడిపూడి సుజాతరాణి, ఖమ్మం టీఎంసీ

దివ్యాంగుల సంఘంలో సభ్యులుగా చేరేందుకు 40శాతం వైకల్య ధ్రువీకరణ ఉంటే సరిపోతుంది. పింఛన్ రాకపోయినా.. సంఘంలో సభ్యులుగా చేరొచ్చు. ఒక్కో సభ్యుడికి తొలి విడతగా రూ.20వేలు ఇస్తాం. స్వయం ఉపాధి పొందేందుకు యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలి. గతంలో యూనిట్ల నిర్వహణ చేసే వారికి రూ.50వేలు ఇవ్వడం జరిగి ంది. కానీ ప్రస్తుతం ఐదుగురు సభ్యులుంటే వారితో దివ్యాంగుల సంఘం ఏర్పాటవుతుంది. మెప్మా ఆధ్వర్యంలో బ్యాంకర్లతో మాట్లాడి ఆర్పీల ద్వారా కమ్యూనిటీ ఆర్గనైజర్లు రుణాలను అందజేస్తారు.



కిరాణ దుకాణం పెట్టుకున్నా

ఆదూరి కృష్ణ, దివ్యాంగుడు

నాకు పూర్తి అంగవైకల్యం కావడంతో ఎలాంటి పని చేయలేని దుస్థితిలో ఉన్నాను. దివ్యాంగుల స్వయం సహాయక సంఘంలో సభ్యుడిగా చేరడంతో నాకు ఈ రోజు రూ.20వేల ఆర్థిక రుణం వచ్చింది. ఆ డబ్బులతో మా ఇంట్లో చిన్న కిరాణ దుకాణం పెట్టుకుంటా దశల వారీగా బ్యాంకు డబ్బులు చెల్లించి.. మళ్లీ రుణాన్ని తీసుకుంటా. నాతో పాటుగా నా భార్య, కుటుంబ సభ్యులకు కూడా కిరాణ దుకాణం ద్వారా కుటుంబ పోషణ జరుగుతుంది.



పాములు పట్టేవాడిని.. కానీ ఇప్పుడు..

షేక్ మస్తాన్, టేకులపల్లి, డబుల్‌బెడ్ రూం ఇళ్ల కాలనీ

నేను దివ్యాంగుడిని కావడంతో.. పొట్టకూటి కోసం పాములు పట్టడంతో పాటు పలు గారడీలు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడిని. కానీ ప్రస్తుతం దివ్యాంగుల సంఘంలో చేరడంతో నాకు రూ.20 వేల ఆర్థిక రుణం దక్కింది. ఈ డబ్బుతో నేను సినిమా థియేటర్లు, పబ్లిక్ ప్రాంతాలలో సెల్‌ఫోన్ కవర్లు, బోర్డులు, కీ చెయిన్‌ల వ్యాపారం పెట్టుకుంటా. దశల వారీగా వ్యాపారాన్ని పెంచుకొని.. ఆర్థికంగా నా కుటుంబానికి అండగా నిలబడతా.

వరద ప్రళయానికి మూడేళ్లు

- రాత్రికి రాత్రే.. గ్రామస్థులంతా పునరావాస కేంద్రాలకు..
- నేటికీ మరిచిపోని బూర్గంపాడు ప్రజలు

6



2022 జూలై16న గోదావరి వరద ఉధృతికి మునిగిన బూర్గంపాడు

ఆయిల్‌పామ్ తోటలకు డ్రిప్ సౌకర్యం కల్పించాలి

- పంట సాగు పరిస్థితిపై అధికారులతో కలెక్టర్ అనుదీప్ సమీక్ష
- 4,472 ఎకరాల్లో సాగుకు అనుమతులిస్తే 931 ఎకరాలకు మాత్రమే ఇవ్వడం పట్ల అసంతృప్తి
- వారంలో పురోగతి లేకపోతే వేరే సంస్థలకు ఇవ్వాలని సూచన

6



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నేడు, రేపు పాలీసెట్ కౌన్సెలింగ్

ఖమ్మం ఖానాపురంహవేలి, జూలై 15(ఆంధ్రజ్యోతి): పాలీసెట్ కౌన్సెలింగ్ మొదటి దశలో సీట్లు పొందిన విద్యార్థులకు బుధ, గురువారాల్లో ఖమ్మం నగరంలోని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జాకీరుల్లా తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, వివిధ గురుకులాలలో 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఎలాంటి విరామం లేకుండా చదివిన విద్యార్థులు కౌన్సెలింగ్‌కు ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని తెలిపారు.



రైతుల సమస్యలు పరిష్కరించాలి

» భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి విజయభాస్కర్


మాట్లాడుతున్న విజయభాస్కర్

నేలకొండపల్లి, జూలై15(ఆంధ్రజ్యోతి): రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి విజయభాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం నేలకొండపల్లి శ్రీసత్యసాయి మందిరంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా సమావేశాలు జరిగాయి. రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో విజయభాస్కర్ మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి కామేపల్లి, కారేపల్లి, ఏన్కూర్ మండలాల రైతులకు సాగునీరందించాలని కోరారు. కేవలం వర్షాధార పంటలకే పరిమితమైన ఆయా మండలాలకు సీతారామ ప్రాజెక్టు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. జిల్లాలో సీడ్ మొక్కజొన్న సాగు చేసే రైతులు అధిక సంఖ్యలో ఉన్నారని, మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులకు సీడ్ కంపెనీలు నేరుగా విత్తనాలు సరఫరా చేయాలని, పంటను కొనుగోలు చేసి నగదును నేరుగా రైతుల ఖాతాల్లో వేయాలన్నారు. మొక్కజొన్న రైతులకు, సీడ్ కంపెనీలకు మధ్య సమన్వయం లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారన్నారు. యాసంగి రైతులకు నేటికీ ధాన్యానికి బోనస్ పడలేదని ప్రభుత్వం వెంటనే బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.

సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సకాలంలో పాలేరుకు సాగర్ జలాలను విడుదల చేసినందులకు, రైతు భరోసా చెల్లించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు చెప్పారు. కార్యక్రమంలో మన్నె కృష్ణారావు, మల్లంపాటి రమేష్, తాళ్ళూరి శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణ, రవికిరణ్, సోమశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పని గంటల పెంపు నిర్ణయాన్ని రద్దు చేయాలి

» కనీస వేతనం రూ.26వేలుగా ప్రకటించాలి

» టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి పద్మ పిలుపు



మాట్లాడుతున్న టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎల్ పద్మ

ఖమ్మం సంక్షేమ విభాగం, జూలై 15(ఆంధ్రజ్యోతి): ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు ప్రాణత్యాగాలు చేసి రోజుకు 8గంటల పని విధానాన్ని తీసుకువస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆనాలోచితంగా పది గంటల పని దినాలని నిర్ణయించటాన్ని టీయూసీఐ తీవ్రంగా ఖండిస్తోందని, ప్రభుత్వం పెంచిన పని గంటల నిర్ణయాన్ని భేషరుతుగా రద్దు చేయాలని టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎల్ పద్మ డిమాండ్ చేశారు. మంగళవారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు ఏ. వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో పలు నిర్ణయాలను ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక, కార్పొరేట్, వ్యాపార శక్తులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నిర్ణయాలను తీసుకుంటుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పోకడలను కాంగ్రెస్ అమలు చేస్తుందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అడ్డుకోవడం కోసమే కార్మికులు ఐక్యంగా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని, ఇలా పని గంటల పెంపు నిర్ణయం జరుగుతుందని కార్మికులు ఎప్పుడు ఊహించలేదన్నారు. పెంచిన పని గంటల నిర్ణయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలు ముట్టడి కార్యక్రమం చేపడ్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 18నెలల తర్వాత కార్మికశాఖ మంత్రిని నియామకం చేశారని ఏద్దేవా చేశారు. షాపింగ్ మాల్స్‌లోని కార్మికులకు కనీస విశ్రాంతి లేకుండా శ్రమదోపిడి జరుగుతుందన్నారు. టీయూసీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జీ. రామయ్య మాట్లాడుతూ జిల్లా కేంద్రాల ముట్టడి కార్యక్రమం విజయవంతాని కోసం ఈనెల 20వ నుంచి 28వరకు దశల వారీగా ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు కొయ్యల శ్రీనివాస్, సీవై. పుల్లయ్య, వెలదండి బాబు, ఆవుల అశోక్, శరత్, ఎస్‌కే. లాల్‌మియా, పుల్లయ్య, పేరబొయిన వెంకన్న, కే. పుల్లారావు, కంకణాల శ్రీనివాస్‌రావు, ధరావత్ సక్రు, ములకలపల్లి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా

విక్రమ్ నియామకం



ఖమ్మం సంక్షేమ విభాగం, జూలై 15(ఆంధ్రజ్యోతి): సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వై. విక్రమ్‌ను పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నియామకం జరిగినట్లు పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈనెల 12, 13 తేదీల్లో హైదరాబాద్‌లో రాష్ట్ర కమిటీ సమావేశాలు జరిగాయి. కాగా గతంలో రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఉన్న యర్రా శ్రీకాంత్ ఆకస్మిక మరణానికి గురికావడంతో రాష్ట్ర కమిటీ సభ్యుని ఖాళీ ఏర్పడింది. దీంతో పార్టీ నిర్ణయం మేరకు రాష్ట్ర కమిటీలోకి విక్రమ్‌ను తీసుకున్నారు. 1997లో ఎస్ఎఫ్ఐలో చేరిన విక్రమ్ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటాలు చేసి కేసుల్ని ఎదుర్కొని రాజకీయంగా చర్చల్లోకి వచ్చారు. తర్వాత పార్టీ పిలుపు మేరకు అనేక కార్యక్రమాలను విజయవంతం చేశారు. జిల్లా నుంచి మరోక నాయకునికి రాష్ట్ర కమిటీలో స్థానం దక్కింది.

తపాలా ఉద్యోగుల సంక్షేమ సంఘం

రాష్ట్ర అధ్యక్షుడిగా వెంకన్న



భద్రాచలం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): తపాలశాఖ గ్రూప్-సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎం. వెంకన్న ఎన్నికయ్యారు. భద్రాచలంలో గత మూడు రోజులుగా జరుగుతున్న తపాల శాఖ గ్రూప్-సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మహాసభలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా రాబోయే రెండేళ్లకు గాను రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎం.వెంకన్న(వరంగల్), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షమ్మి వెంకటేశ్వరరావు(ఖమ్మం), కార్యదర్శిగా ఎం.రామ్‌కుమార్(హైదరాబాద్), కోశాధికారిగా నరసింహారెడ్డి(హైదరాబాద్), సహాయ కార్యదర్శిగా ఆర్.సంతోష్(కొత్తగూడెం)లతో పాటు 15 మంది సభ్యులను ఎన్నుకున్నారు. తపాల ఉద్యోగుల సంఘం జాతీయ సహాయ కార్యదర్శిగా పని చేసి ఉద్యోగ విరమణ చేసిన జి. నాగేశ్వరరావు ఈ సభల నిర్వహణకు చైర్మన్‌గా వ్యవహరించగా ఆయనను ఘనంగా సన్మానించారు.

వరద ప్రళయానికి మూడేళ్లు

» రాత్రికి రాత్రే గ్రామస్థులంతా పునరావాస కేంద్రాలకు తరలింపు » నేటికీ మరిచిపోని బూర్గంపాడు ప్రజలు


2022 జూలై 16న వచ్చిన గోదావరి వరద ఉధృతికి జలదిగ్బంధంలో బూర్గంపాడు(ఫైల్)

బూర్గంపాడు, జూలై 15(ఆంధ్రజ్యోతి): గోదావరి వరద ఉధృతి నేపథ్యంలో అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమై రాత్రికి..రాత్రే బూర్గంపాడుకి చెందిన సుమారు 1000మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించిన రోజుని నేటికి మరవని పరిస్థితి. 2022 జూలై నెలలో వచ్చిన గోదావరి వరదలు మరీ ముఖ్యంగా 14, 15, 16వతేదీల్లో వచ్చిన వరదలు భయభ్రాంతులకు గురిచేశాయి. ఆ సమయంలో అధికారులు తొలుత బూర్గంపాడులో రెండు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. 2022 జూలై 14న అర్ధరాత్రి సమయానికి వరద ఉధృతి 80అడుగులకు చేరుకుంటుందని ఉన్నాతాధికారులు సాయంత్రం సమయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి స్థానిక అధికారులను అప్రమత్తం చేయడంతో ఒక్కసారిగా రాత్రికిరాత్రే అప్రమత్తమయ్యారు. దీంతో అప్పటికప్పుడు బూర్గంపాడు పునరావాస కేంద్రాలతో ఉన్న వారితో పాటు ఇళ్లల్లో ఉన్న ప్రజలను మోరంపల్లిబంజర, లక్ష్మీపురం గ్రామాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి సుమారు 20లారీల ద్వారా అక్కడికి తరలించిన పరిస్థితి. పునరావాస కేంద్రాలకు తరలించే క్రమంలో వరద ఉధృతి పెరగడంతో అర్ధరాత్రి ప్రజలను బూర్గంపాడు పునరావాస కేంద్రం నుంచి మోరంపల్లి బంజర పునరావాస కేంద్రానికి తీసుకవెళుతున్న లారీ సంజీవరెడ్డిపాలెం గ్రామ శివారులో వరదలో చిక్కుకుపోవడంతో అందులోని ప్రజలు భయాభ్రాంతులకు గురయ్యారు. అప్రమత్తమైన అధికారులు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయంతో సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. లారీని ఎక్స్‌కవేటర్ సహాయంతో ఒడ్డుకు చేర్చడంతో ఊపిరిపీల్చుకున్న ఘటనలు మరువలేనివి.

భవనాలపైనే...

బూర్గంపాడుకి చెందిన సుమారు 800నుంచి 1000మంది వరకు ప్రజలు గ్రామంలో ఎత్తైనా భవనాలపై ఉండి తలదాచుకున్నారు. అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని సూచించిన ప్రాణాలను బరి తెగించి అక్కడే ఉండిపోయారు. మరుసటి రోజు గౌతపురం కాలనీకి చెందిన వృద్ధులు, బాలింతలు, చిన్నారులను ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మూడు ఏళ్ల క్రితం వచ్చిన వరద ఉధృతిని తలచుకుని స్థానికులు నేటికి భయాందోళన చెందుతున్నారు. జూలై, ఆగష్టు నెలలలో ప్రాణాలను ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

క్షణక్షణం..భయం భయంగా...

ఆ మూడు రోజుల పాటు బూర్గంపాడు వరద ముంపు బాధితులు క్షణ క్షణం..భయం భయంగా...ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని కాలాన్ని వెల్లదీసిన పరిస్థితి. నేటికి అప్పుడు చోటుచేసుకున్న పలు ఘటనలను గుర్తు చేసుకుంటూ పలువురు కన్నీటి పర్యంతమవుతున్నారు. వరదల సమయంలో 10 మంది ముంపు బాధితులు బూర్గంపాడులోని భారతీభవన్‌లో తలదాచుకుని నాటు పడవ సహాయంతో 2022వ సంవత్సరం జూలై 15న రాత్రి సమయంలో సురక్షిత ప్రాంతానికి బయలుదేరారు. ఈ క్రమంలో బూర్గంపాడులోని మిల్లు సెంటర్ సమీపంలో కరెంటు స్తంభాన్ని ఢీకొని వారు ప్రయాణిస్తున్న పడవ బోల్తా పడింది. దీంతో పడవలోని 12మంది(10మంది ముంపు బాధితులు, ఇరువురు పడవకు చెందిన వ్యక్తులు) గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికులు సహాయంతో 11మందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చగా మేక వెంకటనర్సింహ అనే వ్యక్తి గల్లంతయి మృతి చెందిన పరిస్థితి.

రేర్ డీసీజేస్‌పై అవగాహన



ప్రొఫెసర్ రామయ్యను సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

ఖమ్మం లీగల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం బార్ అసోసియేషన్ హాల్లో అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం రేర్ డీసీజెస్- రోల్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కి వక్తగా ప్రొఫెసర్ డాక్టర్ రామయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ అరుదైన వ్యాధుల ప్రాబల్యం గురించి అవగాహన పెంచడంలో లీగల్ ప్రొఫెషనల్స్ పాత్ర గణనీయమైందన్నారు. ఈ వ్యాధులను నివారించలేమని అయితే ప్రభావితమైన వారికి ఓదార్పు గౌరవాన్ని అందించే విధంగా వాతావరణం నెలకొల్పాలన్నారు. ప్రభుత్వాల నుంచి కాకుండా సమాజం నుంచి కూడా మద్దతు రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రేర్ డీసీజెస్ రోల్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ పైన విశ్లేషణాత్మకమైన వివరణ ఇస్తూ న్యాయవాదులను ఆకట్టుకున్నారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గద్దల దిలీప్‌కుమార్, ఉపాధ్యక్షురాలు యం.విజయశాంతి, కోశాధికారి పొన్నకంటి నరసింహారావు, కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

పినపాక,జూలై 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపాలరావుపేట గ్రామానికి చెందిన వ్యక్తి మంగళవారం గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన గ్రామస్థులు, బంధువులు పినపాక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పినపాక వైద్యులు దుర్గాభవాని ప్రాథమిక వైద్యం అందించారు. మెరుగైన వైద్యం కోసం మణుగూరుప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడనుంచి భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఆత్మహత్యాయత్నానికి కారణాలు తెలియ రాలేదు.

నేడు ప్రజాపంథా సభ..

ఇల్లెందు టౌన్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఇల్లెందులో బుధవారం భారీ సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రజాపంథా కేంద్రనాయకులు రాయల చంద్రశేఖర్ చంద్ర కృష్ణమూర్తి (ఎల్లన్న), జిల్లా నాయకులు గండి యాదన్నల స్మారకార్థం ఇల్లెందులోని జేకేకాలనీ, ప్రజాపంథా కార్యాలయంలో భారీ ఎత్తున స్థూపాలను నిర్మించారు. కాగా ఆవిష్కరణకు సిద్ధం చేశారు. పట్టణంలోని జేకేకాలనీలో నిర్మించిన రాయల చంద్రశేఖర్ ఎల్లన్నల స్థూపాల ఆవిష్కరణ అనంతరం ర్యాలీ నిర్వహించి కార్యాలయం వద్ద భారీ సభ నిర్వహించేందుకు ప్రజాపంథా కార్యకర్తలు, నాయకులు తగిన ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈసభకు మాస్‌లైన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌సింగ్ ఠాగూర్, రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరుకానున్నారు.

సభను విజయవంతం చేయాలి
మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

విప్లవోద్యమంలో ప్రాణాలర్పించిన ఎల్లన్న, రాయలచంద్రశేఖర్, గండి యాదన్నల స్మారకస్థూపాల ఆవిష్కరణ సభకు భారీగా తరలిరావాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఏజెన్సీలో ప్రజల హక్కుల కోసం భూమి సాధించే ఏకైక లక్ష్యంతో పని చేసిన అనేకమంది నాయకులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని ఆవేదన వ్యక్తం చేశారు.



జల స్వప్నం.. సాకారం

(5వ పేజీ తరువాయి)

ప్రవాహ సామర్థ్యంతో రూ.99కోట్లతో దాదాపు 8కిలోమీటర్ల పొడవునా రాజీవ్ లింక్ కెనాల్‌ను కేవలం ఏడాది కాలంలో పూర్తిచేశారు. ఈ ఏడాది మార్చిలో రాజీవ్ లింక్ కెనాల్‌కు గోదావరి జలాలు విడుదల చేసి ఎన్నెస్పీ 21ఎంబీసీకి తీసుకువచ్చారు. ఆసమయంలో వైరాకు గోదావరి జలాలు రాలేదు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలోని కల్లూరు, పెనుబల్లి, వేంసూరు తదితర ప్రాంతాలకు మాత్రం గోదావరి జలాలను సరఫరా చేశారు. అయితే ముఖ్యంగా మంత్రి తుమ్మల పర్యవేక్షణలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్.. నిత్యం రైతులతో సంప్రదింపులు జరిపి భూములు ఇచ్చేలా ఒప్పించి గోదావరి జలాలు సాగుకు అందించడంలో తనవంతు కృషిచేశారు.

ఎన్నెస్పీ 21ఎంబీసీలో 13కిలోమీటర్లు వెనక్కుప్రయాణించిన గోదావరి జలాలు..

వైరా రిజర్వాయర్‌కు గోదావరి జలాలు రావడానికి సీతారామ ప్రాజెక్టు నుంచి ప్రారంభమై దాదాపు 145కిలోమీటర్లు ప్రవహించాల్సి ఉంది. ముఖ్యంగా గోదావరి జలాలు ఎన్నెస్పీ 21ఎంబీసీలో 13కిలోమీటర్లు వెనక్కు నడవాల్సి ఉంది. ఎన్నెస్పీ 21మెయిన్ బ్రాంచ్ కెనాల్‌పై 52వ కిలోమీటర్ వద్ద రాజీవ్ లింక్ కెనాల్‌ను అనుసంధానం చేశారు. అక్కడున్న క్రాస్ రెగ్యులేటర్‌ను పూర్తిగా బంద్ చేసి 38.629కిలోమీటర్ వద్ద ఉన్న ఎస్కేప్ లాకుల వరకు గోదావరి నీటిని దాదాపు 13కిలోమీటర్లు వెనక్కు తీసుకొచ్చారు. అత్యవసర సమయాల్లో సాగర్ జలాలను వైరా రిజర్వాయర్‌కు విడుదల చేయటానికి గాను నిర్మించారు. ఈ ఎస్కేప్ లాకులకు ముందు 38వ కిలోమీటర్ వద్ద ఒక క్రాస్ రెగ్యులేటర్ కూడా ఉంది. 52వ కిలోమీటర్ వద్దనున్న క్రాస్ రెగ్యులేటర్‌ను ఒక షట్టర్ బంద్ చేసి 39వ కిలోమీటర్ వద్దనున్న క్రాస్‌రెగ్యులేటర్ లాకులను పూర్తిగా ఎత్తివేసి ఆసమీపంలో ఉన్న ఎస్కేప్ లాకుల నుంచి గోదావరి జలాలను నిమ్మ(వెదుళ్ల)వాగులోకి మంగళవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అట్టహాసంగా విడుదల చేశారు. దాంతో ఎస్కేప్ లాకుల నుంచి 22కిలోమీటర్ల దూరంలో ఉన్న వైరా రిజర్వాయర్‌కు నిమ్మవాగు ద్వారా గోదావరి జలాలు వచ్చి చేరతాయి. బుధవారం నాటికి గోదావరి జలాలు వైరా రిజర్వాయర్‌ను ముద్దాడనున్నాయి. కృష్ణా పరివాహక ప్రాంతంలోని వైరా రిజర్వాయర్‌కు గోదావరి జలాలు చేరడంతో ఈ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


ఎన్నెస్పీ కాల్వపై ఒక షట్టర్ బంద్ చేసిన క్రాస్ రెగ్యులేటర్

35 ఏళ్లనాడే అనుసంధానానికి యోచన..

వందేళ్ల పైబడిన చరిత్ర కలిగిన వైరా రిజర్వాయర్‌ను గోదావరి జలాలతో అనుసంధానం చేయాలని దాదాపు 35ఏళ్ల కిందటే అప్పటి పాలకులు భావించినా అడుగు ముందుకు పడలేదు. ఇప్పుడు ఎట్టకేలకు గోదావరి జలాలు వైరాకు చేరడంతో ఈ ప్రాంత రైతుల స్వప్నం సాకారమైంది. దాంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఎన్నెస్పీ 21ఎంబీసీలో 13కిలోమీటర్లు గోదావరి జలాలు వెనక్కు నడిచి అక్కడి నుంచి ఎస్కేప్ లాకుల ద్వారా వైరాకు చేరడంపై రైతుల్లో ఉన్న అనుమానాలు పటాపంచలయ్యాయి. 16నెలల కాలంలో గోదావరి జలాలు వైరాకు చేరడం పట్ల రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఓవైపున సాగర్‌జలాలు.. మరోవైపున గోదావరి జలాలు వైరాకు వచ్చే మార్గం సుగమం కావడంతో వైరాతోపాటు మధిర నియోజకవర్గంలోని పలు మండలాల్లోని భూములకు సాగునీటి ఎద్దడి తొలగిపోనుంది.

ఆయిల్‌పామ్ తోటల్లో డ్రిప్ సౌకర్యం కల్పించాలి

» కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మంకలెక్టరేట్, జూలై15(ఆంధ్రజ్యోతి): ఆయిల్ పామ్ తోటల్లో డ్రిప్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం కలెక్టర్, ఆయిల్ పామ్ సాగు, డ్రిప్ సౌకర్యం ఏర్పాటుపై అధికారులతో సమీక్షించారు. జిల్లాలో 2522 ఎకరాల్లో మొక్కలు నాటితే 931ఎకరాల్లో మాత్రమే డ్రిప్ ఏర్పాటు కావడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. వారం రోజులలో పురోగతి కనిపించని పక్షంలో వేరే కంపెనీలకు అవకాశం కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఖమ్మం జిల్లాలో పెరుగుతున్న విస్తీర్ణం అనుగుణంగా ఒకే కంపెనీపై ఆధారపడకుండా పలు కంపెనీల ద్వారా రైతుల పొలాల్లో డ్రిప్ సౌకర్యం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎంవీ మధుసూదన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, హార్టికల్చర్ అధికారి అనిత, ఏడీఏలు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణ,
పచ్చదనం పెంపునకు కృషి చేయాలి

జిల్లాలోని గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల పనితీరుపై మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి అధికారులతో సమీక్షించారు. వనమహోత్సవం, పారిశుధ్య నిర్వహణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, తాగునీటి సరఫరా, ఉపాధిహామీ పనులు, ఇందిరా మహిళా డెయిరీ, తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించి పలుసూచనలు చేశారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే అక్కడ తప్పనిసరిగా ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులలో నమోదయ్యే డెంగ్యూ, మలేరియా కేసుల సమాచారం కూడా స్థానిక సంస్థలకు ప్రతిరోజు చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భవనాల పెండింగ్ ఆస్తిపన్ను వసూలు నోటీసులు జారీ చేయాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం ముగిసిన తర్వాత కన్వర్జెన్స్ సమావేశం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం నేపథ్యంలో నీటినాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డీవో సన్యాసయ్య, డీపీవో ఆశాలత, డీఎంహెచ్ఓ డాక్టర్ కళావతి బాయి, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ఇంకా వర్షాభావమే!

(5వ పేజీ తరువాయి)

రైతులకు వరినారుమళ్లతో పాటు వరిసాగు చేసే రైతులకు పత్తి, మొక్కజొన్న వంటి పంటలకు కాస్త ఉపశమనం కలుగుతుంది. జిల్లాలో సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలు.. సాగర్ అనుసంధానం సంకల్పం నెరవేరింది. ఫలితంగా వర్షాభావ పరిస్థితుల తరుణంలో సుమారు రూ.2లక్షల ఎకరాలకు నీటి సదుపాయం లభిస్తుంది. గోదావరి జలాలకు సంబంధించి.. సుమారు 1500క్యూసెక్కుల నీరు 145కి.మీ మేర ప్రయాణం సీతారామ ద్వారా సాగిస్తున్నాయి. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుదలతో ఎత్తిపోతల నుంచి నీటిని విడుదల చేయించి ఏన్కూరు లింకు కెనాల్ ద్వారా వైరా ప్రాజెక్టుకు గోదావరి జలాలు చేరేలా చర్యలు తీసుకున్నారు. వైరా, లంకసాగర్ ప్రాజెక్టుల్లో సస్యశ్యామలం అవుతున్నందు వల్ల వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల్లో సాగర్ ఆయకట్టుకు గోదావరి నీరు లాభం చేకూరుస్తోంది. సీతారామ కాలువ వెంట పినపాక, కొత్తగూడెం, అశ్వారావుపేట, వైరా నియోజకవర్గాల్లోని చెరువులకు కూడా తూముల ద్వారా నీరు ఇవ్వాలని మంత్రి తుమ్మల అధికారులకు సూచించారు. ఇప్పటికే కొందరు ఆయిల్‌ఇంజన్ల ద్వారా పొలాలకు మళ్లిస్తున్నారు. మరోవైపు పాలేరు నుంచి 500క్యూసెక్కుల నీటిని ఎడమ కాలువ ద్వారా విడుదల చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు.. ఇటీవలే నీటిని విడుదల చేయడంతో ఎడమ కాలువలోని కొన్ని గ్రామాలకు ప్రస్తుతం మోటార్లు, ఆయిల్ ఇంజన్ల ద్వారా నీరు చేరుతుంది. యూట పనులు పూర్తయితే పూర్తిస్థాయిలో నీరు వదిలే అవకాశం ఉంది.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

సింగరేణి డైరెక్టర్ (పా)కు ఐఎన్‌టీయూసీ వినతి


గౌతమ్ పోట్రుకు వినతిపత్రం అందచేస్తున్న ఐఎన్‌టీయూసీ ప్రతినిధిబృందం

రుద్రంపూర్, (సింగరేణి) జూలై 15 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ ప్రతినిధి బృందం సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రుకు వినతిపత్రాన్ని మంగళవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో అందజేశారు. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణిలో పని చేసిన కార్మికుల పేరుమార్పు సమస్యను పరిష్కరించాలని, మెడికల్‌బోర్డులో జరుగుతున్న లోపాలను సరిచేయాలన్నారు. మెడికల్ బోర్డును రెగ్యూలర్‌గా నిర్వహించాలని, విధుల నుంచి తొలగించబడిన మైనింగ్ సిబ్బందికి వన్‌టౌన్ రీఎంప్లాయిమెంట్ అవకాశాన్ని కల్పించాలని కోరారు. సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు లోక్ అదాలత్‌ను ఏర్పాటుచేయాలని, కార్మికుల బదిలీలకు సంబంధించి ప్రస్తుతం ఉన్న పాలసీని వెంటనే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నర్సింహారెడ్డి, ధర్మపురి, త్యాగరాజన్, జట్టి శంకర్‌రావు, వికాస్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థుల ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి

ఖమ్మంఖానాపురంహవేలి, జూలై15 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో 9, 10 తరగతులు చదివిన బీసీ విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీసంక్షేమశాఖ అధికారి జీ. జ్యోతి మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈపాస్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ సౌకర్యం కల్పించారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతం వారికి రూ.2లక్షల ఆదాయం మించి ఉండరాదని తెలిపారు. బీసీ కులానికి చెంది, మీసేవ ద్వారా తాహసీల్దార్‌చే కుల ధృవీకరణ పత్రం, విద్యార్థి బ్యాంక్ పాస్ బుక్, తల్లితండ్రి జాయింట్ ఎకౌంట్‌తో తెరిచిన జీరాక్స్ కాపీని జతచేయాలని తెలిపారు.ఆన్‌లైన్‌లో పూర్తి చేసిన దరఖాస్తుల వివరాలను ప్రింట్‌తీసి దరఖాస్తులతోపాటు సర్టిఫికెట్లను జతపరిచి జిల్లా వెనుకబడిన తరగతులు కార్యాలయం కలెక్టరేట్‌లో అందించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి తెలిపారు.



తూ.. ఏం బతుకు?

- రాయినై పుడితే బాగుండు అంటూ ఓ అన్నదాత ఆవేదన
- పాట రూపంలో రైతుల దీనస్థితిని వినిపించిన వెంకన్న
- సోషల్ మీడియాలో ఒక్క వీడియోతో వైరల్

తిరుమలాయపాలెం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): 'తూ.. ఏం బతుకిది? రాయినై పుడితే బాగుండు' అంటూ ఓ రైతు పాట రూపంలో తనతో పాటు సాటి అన్నదాతలు పడుతున్న కష్టాల కన్నీటిని వివరిస్తున్న ఓ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. దేశానికి అన్నం పెట్టే అన్నదాత బతుకు ఎంత హీనంగా మారిందో, పది మంది కడుపు నింపే రైతుల దుస్థితి ఎంత దుర్భరంగా ఉందో.. కాలం కలిసిరాక వేసిన పంటలు ఎండుతుంటే వారి కడుపు ఎలా తరుక్కుపోతుందో.. కష్టపడి పండించిన పంటకు సరైన ధర రాక.. ప్రభుత్వాల నుంచి న్యాయం జరగక.. రైతులు పడే బాధేంటో వివరిస్తూ తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలుకు చెందిన ఆరెంపుల వెంకన్న పాడిన పాట అందరినీ ఆలోచింపజేస్తోంది. చిన్నతనం నుంచే వ్యవసాయం చేస్తున్న వెంకన్న గ్రామంలో తనకున్న మూడెకరాల్లో వివిధరకాల పంటలు పండించి వాటిని మార్కెట్‌కు తరలించి విక్రయించేసమయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాడు అధికంగా పెట్టుబడులు కావడం, ప్రకృతి సహకరించకపోవడంతో గిట్టుబాటు ధర రాక విసుగు చెందిన వెంకన్న కొంత భూమి కౌలుకు ఇచ్చి మరికొంత భూమిలో ఆకుకూరలు పండించి చుట్టుపక్కల ఊర్లలో అమ్ముతూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో ఇటీవల ఇటీవల పక్కనే ఉన్న దమ్మాయిగూడెం గ్రామానికి ఆకుకూరలు అమ్మేందుకు వెళ్లిన వెంకన్న గోంగూర కట్ట రూ. 10 అని చెప్పగా.. ఓ వినియోగదారుడు రూ.5కు బేరం ఆడాడు. ఆ సమయంలో వెంకన్న బాధతో పాడినపాట సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. రైతునై పుట్టాను.. రైతునైపెరిగాను, రాయినై పుడితే ఏ రందీ ఉండదు.. ఏమి బతుకు ఇది.. తూ ఏమి బతుకు' అంటూ తన దీనగాథను పాటరూపంలో వెల్లడించాడు. 20ఏళ్లుగా న్యూడెమోక్రసీలో పని చేస్తూ అనేక పదవులు చేపట్టిన వెంకన్న ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో ఎంపీటీసీగా పోటీ చేసి రూపాయి ఖర్చులేకుండా గెలిచాడు. అంతే కాదు ఆ సమయంలో ఎంపీపీ ఎన్నికల్లో ఓటుకోసం రూ.6లక్షలు ఇస్తామని ఆశావహులు చెప్పినా తను ఓటును అమ్ముకోకుండా తనను గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేశాడు. ఢిల్లీలో నల్లచట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ధర్నాలో తన గళంతో రైతుల్లో చైతన్యం నింపి పలువురి ప్రశంసలు అందుకున్నాడు. రైతుల సమస్యల పరిష్కారానికి జరిగే ప్రతీ ఉద్యమంలో వెంకన్న పాల్గొంటాడు. అలాగే విద్యుత్ ఉద్యమ సమయంలో గజ్జె కట్టి పాటలు పాడాడు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ఉద్యమానికి ఊపు తెచ్చాడు. వెంకన్న నిరక్షరాస్యుడైనా డప్పు, కోలాటంలో అనేకమందికి శిక్షణనిచ్చాడు. రైతులపై ఉన్న మక్కువతోపాటలు పాడే వెంకన్న.. తన కుటుంబ పోషనకు తన పొలంలో పడించే కూరగాయలను వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తూ ఉంటాడు.



పొలంలో పనిచేస్తున్న వెంకన్న

గిరిజన సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళికలు

(5వ పేజీ తరువాయి)

విన్నవించారు. అనంతరం పీవో మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో నివసించే కొండరెడ్ల కుటుంబాలకు ఐటీడీఏ ద్వారా అనేక పథకాలు అందిస్తున్నామని, విద్య, వైద్య రంగాల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గిరిజన విద్యార్థుల విద్య బలోపేతానికి కావడానికి ఉద్దీపకం వర్క్‌బుక్ ప్రవేశపెట్టి చాలా వరకు ఫలితాలు సాధించామని అన్నారు. పదో తరగతి చదువు పూర్తయిన విద్యార్థుల కోసం కెరీర్ గైడెన్సు కార్యక్రమం రూపొందించి వారికి అవగాహన కల్పించామని, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఇదే తరహా కార్యక్రమాలను అన్ని ఐటీడీఏలలో నిర్వహించే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. రైతులకు కరెంటు మోటార్లు, ఆయిల్ ఫాం సాగు, చేపల చెరువులు, బోర్లు, కమ్యూనిటీ హాలు, స్పిన్నర్లు, టెంటు హౌజ్‌లు, తేనెటీగల పెంపకంలో శిక్షణ, అగరబత్తుల తయారీలో శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. అలాగే మిల్లెట్ బిస్కెట్ల తయారీ, ఇప్పపువ్వు సేకరణ, కందిపప్పుకు సంబంధించి యూనిట్లు నెలకొల్పి మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని, గిరిజన మ్యూజియం సైతం ఏర్పాటు చేశామన్నారు. కొండరెడ్లకు కల్పిస్తున్న మౌలిక వసతులు, గిరిజన విద్యార్థుల విద్యాపరంగా తీసుకుంటున్న చర్యలు, సంస్కృతి సంప్రదాయాలు అంతరించిపోకుండా మ్యూజియం ఏర్పాటు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి డే విడ్‌రాజు, పీవీటీజీ అధికారి రాజారావు, ఆత్రం ము కుందరావు, కుడిమేత తిరుపతి, మర్సుకోల బాబురా వు, ఏకం వసంతరావు, సిడం బీమావు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధార్తీ భాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ శ్యాచురెషన్, పీఎం జన్మన్ సదస్సుల నిర్వహణపై గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర పథకాల పురోగతిని పీవో రాహుల్‌ను అడిగి తెలుసుకున్నారు. గిరిజన గ్రామాల్లో ధర్తీ అపాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ సదస్సులు ప్రత్యేక అధికారులు, అన్ని శాఖల అధికారులతో గిరిజనులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. జీపీఎస్ పాఠశాలల్లో క్యాంపులు నిర్వహించి 15,445 మందికి స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించామని, అందరికి ఐడీ కార్డులు అందజేయడం జరిగిందని పీవో రాహుల్ తెలిపారు. కిసాన్ సమ్మద్ నిధి యోజన కింద 10290 మందికి భీమాకార్డులు అందజేశామని, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆశ్రమ పాఠశాలల్లో పని చేసే ఎఎన్ఎంలకు, గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు 114 మెడికల్ కిట్లు అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజు, ఐటీడీఏ పీవోలు, డీడీలు పాల్గొన్నారు.



పీవో రాహుల్‌తో మాట్లాడుతున్న ఉట్నూరు ఐటీడీఏ గిరిజన బృందం

విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి

జూలూరుపాడు, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఐటీడీఏ ద్వారా ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని ఐటీడీఏ పీవో రాహుల్ తెలిపారు. మంగళవారం మండలంలోని పడమట నర్సాపురం గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో రూ. 48వేలతో ఏర్పాటుచేసిన టేబుల్ టెన్నిస్‌ను ఆయన ప్రారంభించారు. ఉపాధ్యాయ సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నైపుణ్యాలను గుర్తించేందుకుగాను డిబెట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలకు టీవీను అందించాలని బాలికలు పీవోను కోరగా 10 రోజుల్లో పంపిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో విద్యావ్యవస్థ అంటే నాలుగైదు సబ్జెక్టుల్లో మంచి మార్కులు సాధించడమే ఉండేదన్నారు. ప్రస్తుతం విద్యతో పాటు ఫిట్‌నెస్, మానసిక దృఢత్వం, తదితరాలలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు గాను ప్రత్యేక తరగతులను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. అన్ని ఆశ్రమ పాఠశాలల్లో కొత్తగా వ్యాసరచన, ఉపన్యాసం పోటీలతో పాటు, కుట్లు, అల్లికలు, కరాటే తదితర అంశాలలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారిలో నైపుణ్యాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ఏడాది భద్రాద్రి జిల్లాలోని 5 ఆశ్రమ పాఠశాలల్లో హాకీ, 5 ఆశ్రమ పాఠశాలల్లో హ్యాండ్‌బాల్, 5 ఆశ్రమ పాఠశాలల్లో బాల్‌బ్యాడ్మింటెన్, 5 ఆశ్రమ పాఠశాలల్లో రెజ్లింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఏడాది 5 ఆశ్రమ పాఠశాలల్లో టేబుల్‌టెన్నీస్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు బాగా చదివి లక్ష్యం దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుభద్ర, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు ఇల్లెందులో మంత్రి సీతక్క సభ

ఇల్లెందు టౌన్, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : మహిళా శక్తి సంఘాలు, డ్వాక్రా గ్రూపు మహిళలతో ఈ నెల 17న ఇల్లెందులో మంత్రి సీతక్క భారీ సభను నిర్వహించనున్నారు. ఈ మేరకు మంగళవారం అదనపు కలెక్టర్, డీఆర్‌డీఏ పీడీ విద్యాచందన ఏర్పాట్లను పరిశీలించారు. ఇల్లెందు పట్టణంలోని జేకేకాలనీ సింగరేణి పాఠశాల గ్రౌండ్‌లో మంత్రి సీతక్క మహిళా శక్తి సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఉదయం 11గంటలకు మంత్రి సీతక్క సభ ప్రారంభమవుతుందని పేర్కొన్నా రు. ఇల్లెందు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి ఐకేపీ మహిళా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో తరలిరావాలని వెల్లడించారు. అంతేకాకుండా ప్రభుత్వం ద్వారా మహిళలకు అందుతున్న వివిధ రకాల రుణాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆమె వెంట ఎంపీడీవో దన్‌సింగ్, ఎంపీవో చిరంజీవి, ఏపీఎం దుర్గారావు, హరిహరక్షేత్రం చైర్మన్ గందె సదానందం, మడుగు సాంబమూర్తి, పులి సైదులు, మండల రాములు, దొడ్డా డానియేల్, జాఫర్, చిల్లా శ్రీనివాస్ ఉన్నారు .



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విద్యాచందన

రేపు కోటమైసమ్మతల్లి ఆలయంలో వేలం పాట



కారేపల్లి, జూలై15(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కోటమైసమ్మతల్లి ఆలయంలో గురువారం వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభిరామారావు, ఈవో కె.వేణుగోపాలచార్యులు ఓ ప్రకటనలో తెలిపారు. దసరా పండగ సందర్భంగా ఐదు రోజుల పాటు జరిగే మహాజాతరలో దుకాణాలు ఏర్పాటు చేసుకునేవారి కోసం వేలం నిర్వహిస్తున్నారు.

ఆలయ ప్రాంగణంలో దేవదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు మేరకు జాతరలో కొబ్బరి కాయలు,పూజసామాగ్రి అమ్మకాలు, లడ్డు, పులిహోర, అమ్ముకునేవాటికి సంబంధించిన వేలం నిర్వహిసున్నట్లు తెలిపారు.

20న ఉమ్మడి జిల్లా బాక్సింగ్ జట్ల ఎంపికలు

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, జూలై15(ఆంధ్రజ్యోతి): ఉత్తరప్రదేశ్‌లో వచ్చే నెల 6 నుంచి 14 వరకు జరుగనున్న జాతీయ సబ్ జూనియర్ బాలురు, బాలికల పోటీలలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాల జట్లలను ఎంపిక చేయడం జరుగుతుందని బాక్సింగ్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ యర్రా కామేష్ తెలిపారు. మంగళవారం యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన బాక్సింగ్ జిల్లా సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో సబ్ జూనియర్స్ 30 కేజీల నుంచి 70 కేజీల వరకు 15 విభాగాల్లో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర జట్టు ఎంపిక చేసి జాతీయ సబ్ జూనియర్స్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన బాక్సర్లు ఈ నెల 20 ఉదయం 8 గంటల లోపు కొత్తగూడెంలోని ప్రగ తి మైదానంలో రెండు జిల్లాల బాక్సింగ్ క్రీడాకారులు వయస్సు నిర్ధారణ ధృవపత్రం తీసుకొని హాజరు కావాల్సిందిగా కోరారు. వివరాలకు కోచ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.ఈశ్వర్‌కు 7893669676, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యర్రా కామేష్ 9885442131, ఖమ్మం జిల్లా మాలోత్ రాజా 9949083202 నెంబర్లను సంప్రదించాలని కోరారు. బాక్సింగ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ జిల్లా రాజా, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.షమీఉద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శివాసుబ్రహ్మణ్యం, సీనియర్ బాక్సర్ మాలోత్ గౌతమ్, కౌశిక్ తదితరులున్నారు.

దుకాణాల సముదాయాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఇల్లెందు టౌన్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఇల్లెందు పట్టణంలోని జగదాంబసెంటర్‌లో మునిసిపాలిటీ నిర్వహించిన 16దుకాణాల సముదాయాల్లో 9 దుకాణాలకు జనరల్ పద్ధతిలో కేటాయించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇల్లెందు మున్సిపల్ కమిషనర్ సీహెచ్. శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఒక్కొక్క దుకాణంకు రూ.3,407 కలుపుకుని కేటాయించేందుకు ఆసక్తి గల వారు దరఖాస్తులను ఈ నెల 16నుంచి 25వ తేదీ లోపు చేయాలని సూచించారు. పూర్తి వివరాలకు మున్సిపల్ కార్యాలయం, రెవెన్యూ అధికారి ఈ. శ్రీనివాస్‌ను సంప్రదించాలని కోరారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ



బీరువా తాళం పగులగొట్టిన దృశ్యం

కామేపల్లి, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తాళ్లగూడెం గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. తాళ్లగూడెం గ్రామానికి చెందిన తూరపాటి వెంకటేశ్వర్లు సోమవారం ఇంట్లో సభ్యులతో కలిసి బంధువుల ఇంటికి వెళ్లాడు. తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగులగొట్టి ఉంది. బీరువాలో ఉన్న 40తులాల వెండి, 6 గ్రాముల బంగారు వస్తువులు అపహరించుకుపోయారని వాపోయాడు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

రేపటిలోపు అభ్యంతరాలను తెలపాలి

ఖమ్మం ఖానాపురంహవేలి, జూలై 15(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కేజీబీవీలలో ఇటీవల నియమించిన మహిళా బోధన సిబ్బందికి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఈ నెల 17లోగా అభ్యంతరాలు సమర్పించాలని డీఈవో కె. సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం ఆరుగురిని నియమించడం జరిగిందని, వారి వివరాలు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ఈత పోటీలకు పేర్లు నమోదు చేసుకోవాలి

చుంచుపల్లి, జూలై15(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ జీహెచ్ఎంసీ బాలయోగి స్టేడియంలో ఈ నెల 19, 20 తేదీలలో జరిగే సబ్ జూనియర్, జూనియర్ రాష్ట్రస్థాయి ఈత పోటీలో పాల్గొనే భద్రాద్రి జిల్లా క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని భద్రాద్రి జిల్లాల స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ హనుమంతు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు కొత్తగూడెం సీఈఆర్ క్లబ్ స్విమ్మింగ్ పూల్ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 2008 నుంచి 2014 మధ్య జన్మించిన వారై ఉండాలన్నారు. వివరాల కోసం 99080 53539, 98669 23395 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ట్రాక్టర్ ప్రమాదంలో రైతు మృతి

దుమ్ముగూడెం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ట్రాక్టరు ప్రమాదంలో రైతు మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలోని మంగువాయిబాడవ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగువాయిబాడవకు చెందిన రైతు కల్లూరి వీరభద్రం(40) పొలం పనుల కోసం ట్రాక్టరుపై వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో అదుపు తప్పి కిందపడ్డాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు వెంటనే దుమ్ముగూడెం పీహెచ్‌సీకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం భద్రాచలం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. వీరభద్రం సీపీఎం మండల కమిటీ సభ్యులు కాగా, మాజీ వార్డు సభ్యునిగా పనిచేశారు.

చికిత్స పొందుతూ పాస్టర్...

ఖమ్మం ఖానాపురంహవేలి, జూలై 15(ఆంధ్రజ్యోతి): చికిత్స పొందుతూ చర్చి పాస్టర్ మృతి చెందిన సంఘటనపై ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. టూటౌన్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. నేలకొండపల్లి మండలం అజయ్‌తండాకు చెందిన గుగులోత్. సైదులు(37) చర్చి పాస్టర్‌గా పని చేస్తున్నాడు. ఆయన భార్య రాధ ఖమ్మం ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా పని చేస్తుంది. దీంతో ఆమె ఖమ్మంలో వారి ఇంటి నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తుండగా సోమవారం ఆసుపత్రి వద్ద జరిగిన రోడ్డు దాటుతున్న ఆయనను ఓ గుర్తు తెలియని ఆటో బలంగా ఢీకొటింది. తీవ్రంగా గాయపడిన అతడిని ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడి భార్య రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

వాహనం ఢీకొని రెండు గేదెలు మృత్యువాత

అశ్వారావుపేట రూరల్, జూలై 15(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వాహనం ఢీకొని రెండు గేదెలు మృతి చెందిన సంఘటన మండలంలో మంగళవారం జరిగింది. మండలంలోని వినాయకపురం గ్రామానికి చెందిన మురళీ అనే రైతుకు చెందిన రెండు గేదెలు ఆసుపాక మార్గంలో మృతి చెంది ఉండటాన్ని అటుగా వెళ్తున్న వ్యక్తులు గుర్తించారు. గేదెల మృతితో రూ.లక్ష వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.

కడుపునొప్పి తాళలేక వివాహిత ఆత్మహత్య

సత్తుపల్లిరూరల్, జూలై15 (ఆంధ్రజ్యోతి): కడుపు నొప్పి తాళలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం రాత్రి సత్తుపల్లిలో చోటుచేసుకుంది. సత్తుపల్లి ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కాకర్లపల్లికి చెందిన భోగ్యం సీతమ్మ కుమార్తె దుర్గ భవాని (30)కి సిద్దారం గ్రామానికి చెందిన గోళ్లమూడి గోపితో 2018లో కులాంతర ప్రేమ వివాహం జరిగింది. కాగా దుర్గా భవాని కడుపు నొప్పి తాళలేక ప్రతిరోజూ వాడే మందులను అధిక మోదాతులో మింగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన బంధువులు సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతురాలి తల్లి భోగ్యం సీతమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తు చేపట్టాలి

- ఎస్పీ రోహిత్ రాజ్

కొత్తగూడెం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ప్రతీ కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ రోహిత్‌రాజ్ పోలీసుల అధికారులకు సూచించారు. మంగళవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీసు అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్ బ్లూకోల్ట్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్‌స్పాట్‌ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతోపాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగాచర్యలు చేపట్టాలన్నారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీస్‌శాఖ వినియోగిస్తున్న సాంకేతికను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరితగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్‌నేరాల బారిన పడకుండ ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్‌నేరాల్లో నగదును కోల్పోయి బాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పని చేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో పతకాలు పొందిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించారు. వర్టికల్స్ వారీగా ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందచేశారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్, కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, ఇల్లెందు డీఎస్పీలు అబ్దుల్ రెహమాన్, సతీస్‌కుమార్, రవీందర్‌రెడ్డి, చంద్రభాను, ఈసీఆర్బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, పాల్గొన్నారు.



ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులకు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎస్పీ రోహిత్ రాజ్

ఎస్పీ పీఆర్వోపై కేసు నమోదు

పాల్వంచ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి జిల్లా ఎస్పీ కార్యాలయంలో పీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్‌పై పాల్వంచ టౌన్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. డీ. శ్రీనివాస్ కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో పీఆర్వోగా తన విధులతో పాటు పాల్వంచ మధువన్ రెస్టారెంట్ నిర్వహిస్తున్నాడు. ఆదివారం రెస్టారెంట్ పక్కన ఉన్న ప్లైవుడ్ షాప్ నిర్వాహకుడు ఇషాంత్‌చౌదరి సదరు కానిస్టేబుల్ కారును ప్లైవుడ్ షాపు ఎదురుగా పార్కు చేస్తుండగా తన షాపు ఎదురుగా కారు పార్కు చేస్తే తాము వ్యాపారం ఎలా చేసుకోవాలి అని ప్రశ్నించాడు.దీంతో ఆవేశంతో అతని షాపులోకి ప్రవేశించిన శ్రీనివాస్ అతడిని దుర్భాషలాడటమే కాక అతడిని పలు విధాలుగా బెదిరించాడు. అతని ఫిర్యాదు మేరకు పాల్వంచ టౌన్ ఎస్ఐ సుమన్ సదరు కానిస్టేబుల్ శ్రీనివాస్‌పై కేసు నమోదు చేశారు. అదే విధంగా తాను కారు పార్కు చేస్తుండగా అకారణంగా ప్లైవుడ్ షాపు యజమాని ఇషాంత్ చౌదరి తనతో వాగ్వాదానికి దిగాడని, తనను దుర్భాషలాడాడని శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదుతో ఇషాంత్ చైదరిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా ఈ ఘనటలో ప్లైవుడ్ షాపు యజమాని తప్పు ఏమీ లేదని, సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్థానికులు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

దుమ్ముగూడెం జూలై 15 (ఆంధ్రజ్యోతి): సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం సున్నంబట్టి-కాశీనగరంల మధ్య ఓ ప్రైవేటు కంపెనీ నిల్వ ఉంచిన ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న ఒక ట్రాక్టరు మంగళవారం పట్టుబడింది. బైరాగులపాడుకు చెందిన కొన్ని ట్రాక్టర్లు సున్నంబట్టి మీదుగా ఇసుక అక్రమరవాణా చేస్తున్నారు. తమ గ్రామం మీదుగా తోలడానికి వీల్లేదంటూ సోమవారం రాత్రి సున్నంబట్టి గ్రామస్తులు కొందరు ఇసుక ట్రాక్టర్లను ఆపారు. ట్రాక్టర్లు ఆపిన విషయం వెంటనే మండల స్థాయి అధికారి ఒకరికి ఫోను చేసినా స్పందించలేదని తెలుస్తోంది. విషయం తెలుసుకున్న ఆర్ఐ కల్లూరి వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ఇసుక ట్రాక్టరును స్వాధీనపర్చుకొని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఇరు వర్గాలు రాజీ పడడంతో మిగతా ట్రాక్టర్లను వదిలేసి కేవలం ఒక్క ట్రాక్టరుపైన కేసు పడేలా చర్చలు జరిగినట్లు సమాచారం.

భద్రాద్రి అదనపు డీఎంహెచ్‌వోగా సైదులు బాధ్యతలు

భద్రాచలం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం ఐటీడీఏ అదనపు డీఎంహెచ్‌వోగా బి.సైదులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వోగా పని చేస్తున్న ఆయనను పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ రవీంద్రనాయక్ సోమవారం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన పదోన్నతిపై భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఐటీడీఏ పీవో బి.రాహుల్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావులను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చైతన్య, ప్రోగ్రాం అధికారి రాము పాల్గొన్నారు.

అధ్యాపకులకు ప్రిన్సిపాళ్లుగా పదోన్నతి

ఖమ్మం ఖానాపురంహవేలి, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న ఐదుగురు అధ్యాపకులకు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌గా పదోన్నతులు కల్పించిన ఇంటర్ విద్యాశాఖ ఉన్నతాధికారులు. దీంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సీనియర్ అధ్యాపకులకు ప్రిన్సిపాల్స్‌గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

దీంతో ఖమ్మం జిల్లాలో వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఐదుగురు సీనియర్ అధ్యాపకులకు ప్రిన్సిపాల్స్‌గా పదోన్నతులు కల్పించారు. ఇందులో ముగ్గురిని వివిధ జిల్లాలకు బదిలీచేయగా, ఒక్కరు పదోన్నతిని తిరస్కరించినట్లు తెలిసింది. మిగిలిన ఒక్కరిని జిల్లాలోకి కేటాయించారు. వివిధ జిల్లాల నుంచి ఖమ్మానికి ఇద్దరు బదిలీపై వచ్చారు. నగరంలోని శాంతినగర్ జూనియర్ కళాశాల అధ్యాపకుడిగా ఉన్న బి. వీరభద్రరావును జిల్లాలో కూసుమంచి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా, హైదరాబాద్ జిల్లా నుంచి ఏ. వెంకటేశ్వర్లును నగరంలోని నయాబజార్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా, కోదాడ జూనియర్ కళాశాల నుంచి బి. లక్ష్మయ్యను సత్తుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా, వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు వీరస్వామిని పెద్దపల్లి జిల్లాలోని ఓ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా, నయాబజార్ జూనియర్ కళాశాల సీనియర్ అధ్యాపకుడు అనిల్‌కుమార్‌ను హైదరాబాద్‌లోని ఓ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదోన్నతులు కల్పించి బదిలీ చేశారు. శాంతినగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న మరో అధ్యాపకురాలికి పదోన్నతి కల్పించినా తిరస్కరించినట్లు తెలిసింది.

ఇళ్ల నిర్మాణంలో 'పేట' ఆదర్శం

- అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

చంద్రుగొండ, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అశ్వారావుపేట నియోజకవర్గం ప్రథమస్థానంలో నిలిసి రాష్ట్రానికే ఆదర్శంగా మారిందని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. మంగళవారం మండలంలో విస్తృతంగా పర్యటించి పలుగ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రధానంగా సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా పలుగ్రామాలకు వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా చంద్రుగొండ మండలం ఇళ్ల నిర్మాణంలో నియోజవర్గంలోనే ప్రథమస్థానంలో ఉందన్నారు. ఇటీవల ఢిల్లీలో విద్యపై జరిగిన సెమినార్‌లో రాష్ట్రం తరుపున పాల్గొని రాష్ట్రంలో విద్యా విధానాన్ని వివరించటం జరిగిందన్నారు. అదేవిధంగా పలు రాష్ట్రాలో అమల్లో ఉన్న విధానాన్ని పరిశీలించామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్ తదితరులున్నారు.



ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జారే



కారు ఢీ: దంపతులకు గాయాలు

ఖమ్మంఖానాపురంహవేలి,జూలై15(ఆంధ్రజ్యోతి): కారును వెనుక వస్తున్న మరో కారు ఢీకొట్టటంతో ముందు కారు పల్టీకొట్టింది. ఈ ఘటనలో దంపతులకు గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. నగరంలోని మమతా ఆసుపత్రి రోడ్డు నుంచి గొల్లగుడెం రోడ్డుపైకి వస్తున్న ఓవ్యక్తి కారు మరోకారును వెనుకనుంచి ఢీకొట్టింది. దీంతో ముందు వెళుతున్న కారులో దంపతులకు స్వల్పగాయాలతో బయటపడ్డారు. పోలీసులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశారు.సంఘటనపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. గాయపడిన దంపతుల వివరాలు తెలియాల్సి ఉంది.

కొక్కిరేణిలో మట్టిదందా

నల్లతోపుల చెరువు నుంచి యథేచ్ఛగా రవాణా



కొక్కిరేణి నల్లతోపుల చెరువులో మట్టిని తరలిస్తున్న దృశ్యం

తిరుమలాయపాలెం, జూలై15(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొక్కిరేణి నల్లతోపుల చెరువు నుంచి యథేచ్ఛగా మట్టి తరలిపోతుంది. రోడ్డుకు కావాల్సిన మట్టిన కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా తోలుతున్నారు.కొక్కిరేణి నుంచి చింతపల్లి స్టేజీ వరకు ప్రభుత్వం ఇటీవల రహదారికి నిధులు మంజూరు చేసింది. ఈనేపథ్యంలో పదిరోజుల నుంచి రాత్రి పగలు తేడా లేకుండా మట్టిని తరలిస్తున్నారు. రెవెన్యూ, ఇరిగేషన్‌శాఖల అధికారులు అనుమతి తీసుకోవాల్సిఉండగా, ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారు. దీంతోప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. ఇదేంటని అడిగితే తాముప్రభుత్వ మంజూరు చేసిన రోడ్లపనులకే మట్టిని తరలిస్తున్నామని కాంట్రాక్టర్ పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులను ఫోన్‌లో సంప్రదించగా మట్టితోలకానికి దరఖాస్తు చేశారని, ఇంకా అనుమతిలేదని చెబుతున్నారు. అధికారులు స్పందించి మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమర్థంగా విధులు నిర్వర్తించాలి

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కలెక్టరేట్‌లోని ప్రభుత్వ కార్యాలయాల తనిఖీ



డీఆర్డీఏ కార్యాలయంలో తనిఖీ చేస్తున్న కలెక్టర్

ఖమ్మం కలెక్టరేట్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి అధికారి, ప్రభుత్వ సిబ్బంది విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఉద్యోగుల భోజనశాల గదిలో తాగునీరు సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖలో సిబ్బంది ఔట్ సోర్సింగ్, డిప్యూటేషన్ అధికారుల హాజరు కూడా బయో మెట్రిక్ ద్వారా తీసుకోవాలన్నారు. ప్రతి వారం ప్రజావాణి దరఖాస్తుల స్టేటస్‌తో పాటు ప్రతీ శాఖలోని అధికారులు, సిబ్బంది హాజరు వివరాలు అందించాలన్నారు. అధికారులు, సిబ్బంది ముందు అనుమతి లేకుండా గైర్హాజరు కావద్దని సూచించారు. వైద్య కారణాలపై సెలవుల్లో ఉన్న వారి కారణాలు సహేతుకంగా ఉన్నవి లేనివి పరిశీలించాలన్నారు. కార్యాలయం లోపల ఓపెన్ లాంజ్‌లలో పచ్చదనం కోసం మంచి మొక్కలు నాటాలని, ఆకర్షణీయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్యాంటీన్ పరిశీలించారు. టీ తాగి డబ్బులను చెల్లించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట డీఆర్వో ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి కారుమంచి శ్రీనివాసరావు, జిల్లా అధికారులున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఏర్పాటు చేయాలి

సీపీఎం డివిజన్ కార్యదర్శి రమేష్

ఖమ్మంరూరల్, జూలై 15(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కార్యాలయాలు అన్ని ఒకే చోట ఏర్పాటు చేయాలని పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ అన్నారు. ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పాలేరు డివిజన్‌లో అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం రూరల్ మండల ప్రభుత్వ కార్యాలయాలు అన్నింటిని వరంగల్ క్రాస్‌రోడ్డులోని తరుణీ హట్‌లో ఏర్పాటు చేయాలన్నారు. రూరల్ మండలానికి సంబంధించిన గ్రంథాలయాన్ని రూరల్ మండలంలో ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈసమావేశంలో మండల కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, జిల్లాకమిటీ సభ్యుడు నంద్రా ప్రసాద్, జిల్లా నాయకులు షేక్, బషీరుద్దీన్, నందిగామ కృష్ణ, ప్రతాపనేని వెంకటేశ్వర్లు,జక్కంపూడి కృష్ణ, భూక్యా నాగేశ్వరరావు, ఉపేందర్ పాల్గొన్నారు.

ఉద్యమ స్ఫూర్తితో సీపీఐ జిల్లా మహాసభలు

నగర కార్యదర్శి జానిమియా



మాట్లాడుతున్న జానిమియా

ఖమ్మంసంక్షేమవిభాగం, జూలై 15(ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యల పరిష్కార ఉద్యమ స్ఫూర్తితో ఈనెల 19, 20 తేదీల్లో సీపీఐ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ ఖమ్మం నగర సమితి కార్యదర్శి ఎస్‌కే జానిమియా పేర్కొన్నారు. మంగళవారం గిరిప్రసాద్ భవన్‌లో నిర్వహించిన పార్టీ సమావేశంలో మాట్లాడారు.మహాసభల నిర్వాహణపై కీలకంగా సమీక్షించారు. ప్రజాపోరాటాలు, స్థానిక సమస్యలు ఏజెండాగా సభలు కార్యాచరణ చేశామన్నారు. సభలకు రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావుతో పాటుగా 600లకు పైగా ప్రతినిధులు హాజరవుతారని వివరించారు.ఈసమావేశంలో కార్పొరేటర్ బీజీ క్లైమెట్, నగర కార్యదర్శివర్గ సభ్యుడు మహ్మద్ సలామ్, పోటు కళావతి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాస్, యానాలి సాంబశివరెడ్డి, వరదా నర్సింహారావు, నూనే శశిధర్, పీట్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

హైదరాబాద్ బీసీ ధర్నాకు జిల్లా బీఆర్ఎస్ నాయకులు

ఖమ్మంమార్కెట్ , జూలై 15(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్‌ను అమలు చేయాలని కోరుతూ వెనకబడిన తరగతుల ప్రజాప్రతినిధుల వేదిక(బీసీపీఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన మహాధర్నాలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు భారీగా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వారు ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం మాజీమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్య, ఏఎంసీ మాజీ ఛైర్మన్ గుండాల క్రిష్ణ, సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నాగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,కార్పొరేటర్లు కూరాకుల వలరాజు, మాటేటి నాగేశ్వరరావు, శీలంశెట్టి వీరభద్రం, తోట వీరభద్రం అమరగానిక వెంకన్న, షకీనా, కనకం భద్రయ్య, ఎర్రా అప్పారావు, పత్తిపాక రమేష్, పిన్ని కోటేశ్వరావు ఉన్నారు.

విపత్తులు వదిలి.. విద్యుత్ సేవల్లో

- దారితప్పిన డీఆర్ఎఫ్ లక్ష్యం
- ప్రమాదకరంగా విద్యుత్ పనులు
- గతంలో ఒకే ప్రమాదంలో ఇద్దరు సిబ్బంది మృతి

ఖమ్మంకార్పొరేషన్, జూలై 15(ఆంధ్రజ్యోతి): విపత్తులు సమయంలో విధుల నిర్వహించాల్సిన డీఆర్ఎఫ్ గాడి తప్పుతోంది. ప్రధానంగా నగరంలో రహదారుల వెంట వీధివ్యాపారులను ఖాళీ చేయించేందుకు, ఇతర పనులకు వినియోగించాల్సిన ఈ బృందాలను విద్యుత్‌శాఖ పనులకు వినియోగిస్తున్నారు. ఇటీవల కాలంలో విద్యుత్ తీగలకు వృక్షాలు అడ్డుగా వస్తున్నాయని రాజకీయ నాయకులు, కార్పొరేటర్లు ఫోన్లు చేస్తే పంపుతున్నారు. నిభంధనల మేరకు ఆయా పనులను విద్యుత్‌శాఖలోని సిబ్బంది లేదా నూతనంగా అందుబాటులోకి వచ్చిన విద్యుత్ అంబులెన్స్‌ల ద్వారా చేపట్టాలి. కానీ రాజకీయ నాయకులు చెప్పగానే ఆ పని వివరాలను తెలుసుకోకుండానే డీఆర్ఎఫ్ ఇన్‌చార్జీ అధికారులు బృందాలను పంపుతున్నారు. దీంతో సిబ్బంది భయందోళనలకు గురవుతున్నారు. కమిషనర్ స్పందించి నిబంధనల మేరకు ఈ బలగాలతో పనులు చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంపై డీఆర్ఎఫ్ ఇన్‌చార్జ్ బెల్లం రాధికాను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా ప్రమాదకరమైన పనులకు పంపటం లేదన్నారు. కార్పొరేటర్లు కోరటంతోనే పంపిస్తున్నామన్నారు.

గతంలో భారీ ప్రమాదం

2022లో నేలకొండపల్లి సాగర్ కాలువలో మృతదేహం వెలికి తీసేందుకు ఖమ్మం నుంచి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను తీసుకెళ్లారు. పొంతన, సంబంధం లేని పనులు చేయించారు. ఈ కారణంగా ఖమ్మం నగర పాలక సంస్థ అధికారులు గతంలో ఇద్దరు డీఆర్ఎఫ్ సిబ్బంది ఒకేసారి ప్రమాదానికి గురై మృతికి కారణమయ్యారు. ఆ కుటుంబాలు ఇప్పటికీ కోలుకోలేదు. ప్రభుత్వాలు మారిన పాలకవర్గాల తీరు మారక పోవటంతో మరోసారి ప్రమాదం పొంచి ఉందని స్థానికులు చెబుతున్నారు.



విద్యుత్ తీగల మధ్య పనులు చేస్తున్న డీఆర్ఎఫ్ సిబ్బంది

హైవే పనులను అడ్డుకున్న అన్నదాతలు



పనులను అడ్డుకుని నిరసిస్తున్న రైతులు

వైరా, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కనకగిరి సిరిపురం రైతులు మంగళవారం గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను అడ్డుకున్నారు. తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు అవసరమైన అండర్‌పాస్ వంతెనలను నిర్మించకుండా ఇబ్బంది పెడుతున్నారని, గతంలో ఇచ్చిన హామీలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ధ్వజమెత్తారు. గతంలో కూడా ఇదే సమస్యపై పనులను అడ్డుకున్నప్పుడు రైతుల అవసరాల మేరకు వంతెనలు నిర్మిస్తామని హామీ ఇచ్చిన గ్రీన్‌ఫీల్డ్ హైవే అధికారులు తమ ఇష్టానుసారం ఎక్కువ తక్కువతో ఇరుకు వంతెనలు నిర్మిస్తున్నారని, ఫలితంగా తమ పంటల ఉత్పత్తులను తీసుకురావడానికి కనీసం ట్రాక్టర్ కూడా వెళ్లే పరిస్థితులు లేవని రైతులు నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించేవరకు పనులు జరగనివ్వబోమని స్పష్టం చేశారు. రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు రైతులకు సంఘీభావం తెలిపారు.

సంపూర్ణ అక్షరాస్యత దిశగా దానవాయిగూడెం

- పైలెట్ ప్రాజెక్టుగా 59వ డివిజన్ ఎంపిక
- వార్డు ఆఫీసర్లు, ఆర్పీలకు కీలక బాధ్యతలు
- మేయర్‌తో సమావేశమైన డిప్యూటీ డైరెక్టర్ అనిల్



మేయర్‌తో మాట్లాడుతున్న అనిల్

ఖమ్మం కార్పొరేషన్, జూలై 15(ఆంధ్రజ్యోతి): నూరుశాతం అక్షరాస్యత దిశగా ఖమ్మం నగరంలో అడుగులు పడబోతున్నాయి. ఈ క్రమంలో కలెక్టర్ అనుదీప్ ఆదేశాలతో కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఎక్కువ నిరక్షరాస్యులు ఉన్న డివిజన్‌ను ఎంపిక చేయాలని వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ అనిల్‌కు సూచించారు. నిరక్షరాస్యులకు విద్యాబ్యాసం చేయించేందుకు వారిని అక్షరాస్యులుగా మార్చేందుకు వార్డు ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలను కేటాయిస్తామని కమిషనర్ ఆదేశించారు. దీంతో డిప్యూటీ డైరెక్టర్ అనిల్ మంగళవారం మేయర్ పునుకొల్లు నీరజ, టీఎంసీ గుడిపూడి సుజాతతో సమావేశమైనారు. మేయర్ సూచనలతో 700లకు పైగా నిరక్షరాస్యులున్న 59వ డివిజన్‌లోని దాన్వాయిగూడెం ప్రాంతాన్ని పైలెట్ ప్రాజెక్టుగా నిర్ణయించారు. వారంలో రెండురోజులు పాటుగా వార్డుఆఫీసర్లు, ఆర్పీలు దాన్వాయిగూడెంలోని అక్షరాలు నేర్పించి వారికి కనీస విద్యా పరిజ్ఞానం అందించేందుకు కార్యచరణ చేశారు. ఇందుకోసం దాన్వాయిగూడెంలోని అంగన్వాడీ కేంద్రాలు, ఇతర భవనాలను నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్రంలోనే నూరు శాతం అక్షరాస్యత జిల్లా కేంద్రంగా ఖమ్మాన్ని మార్చేందుకు కృషి చేస్తున్నట్లు మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. దశల వారీగా పారిశుధ్య కార్మికులు, అంగన్వాడీ ఆయాలు, ఇతరులను గర్తించి వారు చదువుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు.

వైద్యశాల సమస్యలపై కలెక్టర్‌కు ఐద్వా వినతి

ఖమ్మంకలెక్టరేట్,జూలై15(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమస్యలను పరిష్కరించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కోరారు.మంగళవారం వినతిపత్రం అందచేశారు.జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోని సమస్యలపై ఓసర్వే నిర్వహించినట్లు తెలిపింది. జిల్లా కేంద్ర ప్రధాన ఆసుపత్రిలో బెడ్స్ కొరత చాలా తీవ్రంగా ఉందన్నారు. లాపరోస్కోపి సెంటర్ లేదు, ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలి కోరారు. ఆసుపత్రి పరిసరాలు వినతిపత్రం సమర్పించిన వారిలో ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, మెరుగు రమణ, బండి పద్మ పాల్గొన్నారు.

దేశ సంపదను దోచి పెడుతున్నారు

అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉదయగిరి

కొణిజర్ల,జూలై15(ఆంధ్రజ్యోతి): దేశంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం దేశ సంపద ను కార్పోరేట్ శక్తులకు, బహుళ జాతి కంపెనీలకు దోచిపెడుతోందని అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉదయగిరి విమర్శించారు. మంగళవారం కొణిజర్లలో జరిగిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యదర్గసమావేశంలో మాట్లాడారు. ఈనెల19న ఇల్లందు పట్టణంలో రాజ్యాంగహక్కులకై పోరాడుదాం, ఆదివాసుల హక్కులను రక్షించుకుందాం అనే అంశంపై అరుణోదయ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సుకు జిల్లాలోని కళాకారులు అధికసంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వం సామాన్యప్రజలపై పన్నుల భారాన్ని మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బానోతు కిషన్, శ్రీకాంత్,లక్మక్క, నాగయ్య, గడ్డం మహేష్, నాగేశ్వరరావు, కిషోర్, శాంతి పాల్గొన్నారు.

గంగదేవిపాడు సొసైటీకి రూ.3.16లక్షల ప్రోత్సాహకం

తల్లాడ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(సొసైటీ) పరిధిలో కొత్తగా ఏర్పాటయ్యే రైతు ఉత్పత్తిదారుల సంఘానికి ప్రభుత్వం ఊతమిస్తుంది. ఖమ్మంజిల్లాలో కొత్తగా నాలుగు సొసైటీలలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటుకాగా, ఇందులో తల్లాడ మండలం గంగదేవిపాడు సొసైటీ ఉంది. గంగదేవిపాడు సొసైటీ రైతు ఉత్పత్తిదారుల సంఘానికి రూ.3.16లక్షల కేంద్ర ప్రభుత్వప్రోత్సాహక సహాయం మంజూరయింది. ఈమేరకు మంగళవారం హైదరాబాదులోని ఆచార్య జయశంకర్ వ్యవసాయవిశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో సొసైటీ ఛైర్మన్ తూము వీరభద్రరావుకు డీసీసీబీ ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు రూ.3.16లక్షల ప్రోత్సాహక సహాయంచెక్కును అందించారు గంగదేవిపాడు సొసైటీలో సభ్యులైన రైతులతో రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటయింది. ఇందుకోసం తమ వాటాధనంగా ఒక్కొక్క రైతు రూ.2వేలు చొప్పున చెల్లించారు. రైతులు చెల్లించిన వాటధనానికి సమానంగా కేంద్ర ప్రభుత్వం ఒక్కో రైతుకు మరో రూ.2వేలు చొప్పున ప్రోత్సాహకం జమచేస్తుంది. తొలి విడత ప్రోత్సాహక సహాయంగా గంగదేవిపాడు సొసైటీ రైతు ఉత్పత్తిదారుల సంఘానికి రూ.3.16లక్షల చెక్కును అందించడం జరిగింది.



చెక్కును అందిస్తున్న డీసీసీబీ ఛైర్మన్

‘సీతారామ’తో కల్లూరుకు గోదావరి నీరు



రెగ్యులేటరీ వద్దకు చేరుకున్న గోదావరి జలాలు

కల్లూరు, జూలై, 15 (ఆంధ్రజ్యోతి) : సీతారామ ప్రాజెక్టు ద్వారా కల్లూరు ప్రాంతంలోని నాగార్జున సాగర్ ఆయకట్టుకు మంగళవారం గోదావరి జలాలు చేరుకున్నా యి. దీంతో ఈ వానాకాలం వరి పంటకు ఊపిరి పోసినట్టయింది. కల్లూరు జలవనరుల శాఖ సర్కిల్ పరిధిలో వానాకాలం సాగుగా 1.50లక్షల ఎకరాల్లో వరి సాగవుతోంది. జూన్‌కు ముందే వర్షాలు పడటం.. సాగర్ నుంచి నీరొస్తుందన్న గంపెడాశలతో ఇక్కడి రైతులు జూన్ నెల రెండో వారం నుంచే వరి నార్లు పోశారు. దాంతో పాటు 50శాతం మంది రైతులు కరివేద పద్ధతిలో వరి వేయగా.. మరి కొంతమంది నాట్లు వేశారు. కానీ నెల రోజులుగా సమృద్ధిగా వానల్లేక పోవడం, దీనికి తోడు చెరువులు, కుం టల్లో నీటినిల్వలు సక్రమంగా లేకపోవడంతో వరి నార్లు, పైరు ఎండిపోయే దశకు వచ్చింది. దీంతో కల్లూరు సర్కిల్ పరిధిలో గల పలు ప్రాంతాలకు చెందిన సాగర్ ఆయక ట్టు రైతులు ఆందోళనలో పడ్డారు. ఈ క్రమంలోనే కృష్ణానది ఎగువన భారీగా వరద నీరు వస్తుండటంతో సాగర్ ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురించాయి. ఈలోపే సాగ ర్ ఎడమకాల్వ కల్లూరు సర్కిల్ పరిధిలో గల పలు ప్రాంతాల్లో ఎండిపోతున్న వరి పైరును కాపాడాలని రైతు లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయికి సమస్యను విన్నవించారు. దీంతో స్పందించిన మంత్రులు ముందుగా సీతారామ ప్రాజెక్టు లింక్‌కెనాల్ ద్వారా గోదావరి జలాలను సాగర్ ఎడమకాల్వకు మళ్లించారు. దీంతో కల్లూరు సర్కిల్ పరిధిలో 53 కిలోమీటరు వద్దకు 1000 నుంచి 1200 క్యూసెక్కుల నీరు చేరుకోగా, కల్లూరు సమీపంలోని సాగర్ఎడమకాల్వపై 73 కిమీ కప్పలబంధం రెగ్యులేటర్ వద్దకు 800 నుంచి 1000 క్యూసెక్కుల నీరు చేరినట్టు స్థానిక జలవనరులశాఖ అధికారి ఒకరు ‘ఆంధ్రజ్యోతి’కి తెలిపా రు. దీనికి తోడుగా పాలేరు రిజర్వాయర్ నుంచి కూడా సాగర్ జలాలు విడుదల చేయటంతో కల్లూరు పరిధలోని భూములకు సాగునీటి సరఫరా సామర్థ్యం పెరగనున్నద ని ఆయన వివరించారు. సాగర్ ఎడమకాల్వపై 73 కిమీ రెగ్యూలేటరీ వద్ద నుంచి మధిర బ్రాంచ్ కెనాల్‌కు ప్రస్తుతానికి 450 క్యూసెక్కులు, మరో వైపున పెనుబల్లి, వేంసూ రు, సత్తుపల్లి ప్రాంతాలకు గాను ఎడమకాల్వ ద్వారా మరో 450 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. సాగర్ కాల్వ ఎగువ నుంచి పెరుగుతున్న నీటి సరఫరా సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకోని సాగునీటి సరఫరా ఆయకట్టు భూములకు అందించటం జరగుతుందని జలవనరు ల శాఖ అధికారి తెలిపారు. గోదావరి జలాలు కల్లూరుకు చేరడంతో సాగర్ ఎడమకాలువపై ఈ ప్రాంతానికి చెం దిన రైతుల్లో ఆవిరవుతున్న ఆశలు సాగుపై చిగురించా యి. వారిలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

నానో యూరియాతో అధిక లాభాలు

- రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించిన జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య

కొణిజర్ల, జూలై 15 (ఆంధ్రజ్యోతి): సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయం నానో యూరియా అని, దాంతో రైతులకు అధికలాభాలు ఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య తెలిపారు. మంగళవారం నానో యూరియా, నానో డీఏపీపై మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో రైతుల పంటచేల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో రైతులకు క్లుప్తంగా వివరించారు. నానో యూరియాను ఏ విధంగా పిచికారి చేయాలి, మందును ఎంత మోతాదులో కలపాలని రైతులకు వివరించారు. ఈ సందర్భంగా డీఏవో మాట్లాడుతూ.. నానో యూరియా అనేది ద్రవరూపంలో ఉంటుందని, మొక్కలకు చాలా తక్కువ మొత్తంలో అవసరమైన పోషకాలను అందిస్తుందన్నారు. నానో యూరియాను ఆకులపై పిచికారి చేయడం వల్ల మొక్కలు పోషకాలను సమర్థవంతంగా గ్రహిస్తాయని తెలియజేశారు. పంట దిగుబడి కూడ 8శాతం పెరుగుతుందన్నారు. నానోయూరియాతో పర్యావరణానికి కూడ మేలవుతుందని తెలిపారు. నానో యూరియా తక్కువ పరిమాణంలో అవసరం కాబట్టి రవాణా నిల్వ ఖర్చులు తగ్గుతాయని, అలాగే తక్కువ ఎరువును వాడటం వలన రైతులకు డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. నానో యూరియాతో పంటల నాణ్యత కూడ మెరుగుపడుతుందన్నారు. రైతులు సాధ్యమైనంతవరకు సాంద్రాయెరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని, లాభదాయకమైన, పర్యావరణహితమైన నానో యూరియా వాడుకోవాలని సూచించారు.

బ్రెయిన్‌స్ట్రోక్‌తో అంగన్‌వాడీ కార్యకర్త మృతి



బోనకల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిరునోముల గ్రామంలోని అంగన్‌వాడీ-2 సెంటర్లో టీచర్‌గా పని చేస్తున్న ఎం. జ్యోతి బ్రెయిన్ స్ట్రోక్‌తో సోమవారం అర్ధరాత్రి మృతి చెందారు. ఆమెకు భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. మృతదేహాన్ని మంగళవారం ఐసీడీఎస్ సీడీపీవో బాల త్రిపుర సుందరి, సూపర్‌వైజర్ రమాదేవి, సహచర సిబ్బంది సందర్శించి నివాళులర్పించారు. ఆమె కుటుంబానికి రూ. 20 వేల నగదు సాయం అందించారు.

రైతులకు ఉపయోగంగా 'రైతు నేస్తం'

ముదిగొండ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): రైతునేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని మధిర ఏడీఏ విజయ్‌చంద్ర అన్నారు. మంగళవారం ముదిగొండ రైతువేదికలో హాజరైన రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వానాకాలంలో వరిసాగు చేపట్టే పద్ధతి, నారుపోసుకునే విధానం, డ్రమ్‌సీడర్ ద్వారా వరిసాగు చేపట్టే విధానం తదితర పద్ధతుల గురించి రైతులకు తెలిపారు. నానోయూరియా ఉపయోగాలను, వినియోగించే విధానాన్ని ఆయన వివరించారు. అనంతరం కంది విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏవో సరిత, ఏఈవో మౌనిక, రైతులు పాల్గొన్నారు.

సీతారామతో కల్లూరుకు గోదావరి నీరు

కల్లూరు, జూలై, 15 (ఆంధ్రజ్యోతి) : సీతారామ ప్రాజెక్టు ద్వారా కల్లూరు ప్రాంతంలోని నాగార్జున సాగర్ ఆయకట్టుకు మంగళవారం గోదావరి జలాలు చేరుకున్నాయి. దీంతో ఈ వానాకాలం వరి పంటకు ఊపిరి పోసినట్టయింది. కల్లూరు జలవనరుల శాఖ సర్కిల్ పరిధిలో వానాకాలం సాగుగా 1.50లక్షల ఎకరాల్లో వరి సాగవుతోంది. జూన్‌కు ముందే వర్షాలు పడటం.. సాగర్ నుంచి నీరొస్తుందన్న గంపెడాశలతో ఇక్కడి రైతులు జూన్ నెల రెండో వారం నుంచే వరి నార్లు పోశారు. దాంతో పాటు 50శాతం మంది రైతులు కరివేద పద్ధతిలో వరి వేయగా.. మరి కొంతమంది నాట్లు వేశారు. కానీ నెల రోజులుగా సమృద్ధిగా వానల్లేక పోవడం, దీనికి తోడు చెరువులు, కుంటల్లో నీటినిల్వలు సక్రమంగా లేకపోవడంతో వరి నార్లు, పైరు ఎండిపోయే దశకు వచ్చింది. దీంతో కల్లూరు సర్కిల్ పరిధిలో గల పలు ప్రాంతాలకు చెందిన సాగర్ ఆయకట్టు రైతులు ఆందోళనలో పడ్డారు. ఈ క్రమంలోనే కృష్ణా నది ఎగువన భారీగా వరద నీరు వస్తుండటంతో సాగర్ ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురించాయి. ఈలోపే సాగర్ ఎడమకాల్వ కల్లూరు సర్కిల్ పరిధిలో గల పలు ప్రాంతాల్లో ఎండిపోతున్న వరి పైరును కాపాడాలని రైతులు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి



రెగ్యులేటరీ వద్దకు చేరుకున్న గోదావరి జలాలు



కల్లూరు ప్రాంతంలో ఎండిపోతున్న వరి పైరు

ఎమ్మెల్యే మట్టా రాగమయికి సమస్యను విన్నవించారు. దీంతో స్పందించిన మంత్రులు ముందుగా సీతారామ ప్రాజెక్టు లింక్‌కెనాల్ ద్వారా గోదావరి జలాలను సాగర్ ఎడమకాల్వకు మళ్లించారు. దీంతో కల్లూరు సర్కిల్ పరిధిలో 53 కిలోమీటరు వద్దకు 1000 నుంచి 1200 క్యూసెక్కుల నీరు చేరుకోగా, కల్లూరు సమీపంలోని సాగర్‌ఎడమకాల్వపై 73 కిమీ కప్పలబంధం రెగ్యులేటర్ వద్దకు 800 నుంచి 1000 క్యూసెక్కుల నీరు చేరినట్టు స్థానిక జల వనరులశాఖ అధికారి ఒకరు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. దీనికి తోడుగా పాలేరు రిజ ర్వాయిర్ నుంచి కూడా సాగర్ జలాలు విడుదల చేయటంతో కల్లూరు పరిధలోని భూములకు సాగు నీటి సరఫరా సామర్థ్యం పెరగనున్నదని ఆయన వివరించారు. సాగర్ ఎడమకాల్వపై 73 కిమీ రెగ్యులేటరీ వద్ద నుంచి మధిర బ్రాంచ్ కెనాల్‌కు ప్రస్తుతానికి 450 క్యూసెక్కులు, మరో వైపున పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి ప్రాంతాలకు గాను ఎడమకాల్వ ద్వారా మరో 450 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. సాగర్ కాల్వ ఎగువ నుంచి పెరుగుతున్న నీటి సరఫరా సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకొని సాగునీటి సరఫరా ఆయకట్టు భూములకు అందించటం జరుగుతుందని జలవనరుల శాఖ అధికారి తెలిపారు. గోదావరి జలాలు కల్లూరుకు చేరడంతో సాగర్ ఎడమకాలువపై ఈ ప్రాంతానికి చెందిన రైతుల్లో ఆవిరవుతున్న ఆశలు సాగుపై చిగురించాయి. వారిలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

పంపిణీకి సిద్ధంగా వంట సామగ్రి

బోనకల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తయారీకి సంబంధించి ప్రభుత్వం సరఫరా చేసిన వంటసామగ్రిని బడులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేశారు. నిబంధనల మేరకు విద్యార్థుల సంఖ్య 15 కంటే తక్కువ ఉన్న పాఠశాలలకు వంట సామాగ్రిని కేటాయించలేదు. మిగిలిన అన్ని పాఠశాలలకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా భోజనం తయారు చేసేందుకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన సామగ్రిని ఎంఆర్సీలకు పంపించారు. బోనకల్‌లో ఎంఆర్సీకి వచ్చిన సామగ్రిని ఎంఈవో దామాల పుల్లయ్య పరిశీలించారు. సంబంధిత పాఠశాలల హెచ్‌ఎంలు వంట సామగ్రిని తీసుకెళ్లడానికి బుధవారం ఎంఈవో కార్యాలయానికి రావాలని ఆదేశాలు ఇచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా వంట సామాగ్రి లేక తయారీదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని, తయారీదారుల సమస్యలను గుర్తించి పరిష్కరించినందుకు గ్రామాల్లోని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌గా లక్ష్మయ్య



సత్తుపల్లి, జూలై 15 (ఆంధ్రజ్యోతి): శ్రీ బండి శోభనాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా జీ.లక్ష్మయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్నేళ్లపాటు ఇక్కడ పనిచేసిన వెంకటేశ్వరరావు పదవీ విరమణ పొందగా ఆయన స్థానంలో లక్ష్మయ్య చేరారు. 2024నుంచి కోదాడలో హిస్టరీ లెక్చరర్‌గా పనిచేస్తున్న లక్ష్మయ్య ప్రిన్సిపాల్‌గా ప్రమోషన్ పొందారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జె.రామకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. కళాశాల అభివృద్ధితోపాటు విద్యార్థులను మంచిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని లక్ష్మయ్య చెప్పారు.

తుర్కకాశ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా బడే సాహెబ్



నియామక పత్రం అందుకుంటున్న బడే సాహెబ్

సత్తుపల్లిరూరల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ తుర్కకాశ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సత్తుపల్లి మండలం పాకలగూడెనికి చెందిన షేక్ బడేసాహెబ్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో నియామక పత్రాన్ని ఆసంఘ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడేసాబ్ అందజేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడితో పాటు ఎమ్మెల్సీ అమిరెల్లి ఖాన్, మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ మహమ్మద్ ఉబేదుల కత్వాల్, బాధ్యులు షరీఫ్, రహీం, కరీమ్, బాదుషాలకు బడే సాహెబ్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభ్యున్నతికి, సభ్యుల అభివృద్ధికి తన సహకారం ఉంటుందని బడేసాహెబ్ హామీ ఇచ్చారు.

గంగదేవిపాడు సొసైటీకి రూ.3.16లక్షల ప్రోత్సాహకం



చెక్కును అందిస్తున్న డీసీసీబీ చైర్మన్

తల్లాడ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(సొసైటీ) పరిధిలో కొత్తగా ఏర్పాటయ్యే రైతు ఉత్పత్తిదారుల సంఘానికి ప్రభుత్వం ఊతమిస్తుంది. ఖమ్మంజిల్లాలో కొత్తగా నాలుగు సొసైటీలలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటుకాగా, ఇందులో తల్లాడ మండలం గంగదేవిపాడు సొసైటీ ఉంది. గంగదేవిపాడు సొసైటీ రైతు ఉత్పత్తిదారుల సంఘానికి రూ.3.16లక్షల కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహక సహాయం మంజూరయింది. ఈమేరకు మంగళవారం హైదరాబాదులోని ఆచార్య జయశంకర్ వ్యవసాయవిశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావుకు డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు రూ.3.16లక్షల ప్రోత్సాహక సహాయంచెక్కును అందించారు గంగదేవిపాడు సొసైటీలో సభ్యులైన రైతులతో రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటయింది. ఇందు కోసం తమ వాటాధనంగా ఒక్కొక్క రైతు రూ.2వేలు చొప్పున చెల్లించారు. రైతులు చెల్లించిన వాటధనానికి సమానంగా కేంద్ర ప్రభుత్వం ఒక్కో రైతుకు మరో రూ.2వేలు చొప్పున ప్రోత్సాహకం జమచేస్తుంది. తొలి విడత ప్రోత్సాహక సహాయంగా గంగదేవిపాడు సొసైటీ రైతు ఉత్పత్తిదారుల సంఘానికి రూ.3.16లక్షల చెక్కును అందించడం జరిగింది.

సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న శివరామకృష్ణ

కారేపల్లి, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మధిర పట్టంలో ఈనెల19,20తేదిలలో జరగనున్న సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పేద ప్రజలు సమస్యలే సీపీఐ ఎజెండా అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామ కృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని తాతా వెంకటేశ్వర్లు నివాసంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా మహాసభలో దేశరాష్ట్ర రాజకీయాలపై చర్చ నిర్వహించడం జరుగుతందన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలను, కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తు జరిగే ఈమహాసభలకు రాష్ట్రస్థాయి నాయకులు హాజరవుతారన్నారు. జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్, మండల కార్యదర్శి పాపేనేని సత్యానారాయణ, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల శ్రీనివాస్‌రావు, సీనియర్ నాయకులు వడ్డే వెంకటయ్యసహకార్యదర్శి చెన్నంశెట్టి భూషయ్య, పాల్గొన్నారు.

బోనకల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 19, 20 తేదిలలో మధిరలో జరగనున్న సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి యంగల ఆనంద రావు కోరారు. మండలంలోని కలకోట గ్రామంలో మంగళవారం జరిగిన సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీపీఐ దోపిడీ దారులకు వ్యతిరేకంగా పేదల పక్షాన పోరాడిన పార్టీగా ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు. పార్టీ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, బాగం హేమంతరావులు పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. నాయకులు యంగల ఏలేషు, అచ్చయ్య, వెంకటమ్మ, వసంత, రమ్య, సత్యావతి పాల్గొన్నారు.

వేతనాల కోసం ఆసుపత్రి కార్మికుల సమ్మె



మోకాళ్లపై నిరసన తెలుపుతున్న ఆసుపత్రి కార్మికులు

కల్లూరు, జూలై 15 (ఆంధ్రజ్యోతి): కల్లూరులోని ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మిలు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియూసీ ఆధ్వర్యంలో రెండవ రోజైన మంగళవార ం సమ్మెలో భాగంగా మోకాళ్లపై నిరసన చేశారు. ఈ సందర్భంగా ఏఐటియూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాంబాబు మాట్లాడుతూ.. నాలుగు నెలలు గడుస్తున్న ప్రభుత్వం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. వేతనాలను విడుదల చేసి ఆసుపత్రి కార్మికులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ నెల 24 వ తేదీలోగా వేతనాలు పూర్తి స్థాయిలో విడుదల చేయకపోతే సమ్మెకు పూనుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి నెల 5వ తేదీలోగా వేతనాలు అందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి దమాల దయాకర్, ఆస్పత్రి కార్మికులు కోటేశ్వరీ, నాగమణి, సురేంద్ర, ప్రమోద్, స్వరూప పాల్గొన్నారు.

నానో యూరియాతో అధిక లాభాలు

» రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించిన జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య

కొణిజర్ల, జూలై 15 (ఆంధ్రజ్యోతి): సాంప్రదాయా యూరియాకు ప్రత్యామ్నాయం నానో యూరియా అని, దాంతో రైతులకు అధికలాభాలు ఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య తెలిపారు. మంగళవారం నానో యూరియా, నానో డీఏపీపై మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో రైతుల పంటచేల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో రైతులకు క్లుప్తంగా వివరించారు. నానో యూరియాను ఏ విధంగా పిచికారి చేయాలి, మందును ఎంత మోతాదులో కలపాలని రైతులకు వివరించారు. ఈ సందర్భంగా డీఏవో మాట్లాడుతూ.. నానో యూరియా అనేది ద్రవరూపంలో ఉంటుందని, మొక్కలకు చాలా తక్కువ మొత్తంలో అవసరమైన పోషకాలను అందిస్తుందన్నారు. నానో యూరియాను ఆకులపై పిచికారి చేయడం వల్ల మొక్కలు పోషకాలను సమర్థవంతంగా గ్రహిస్తాయని తెలియజేశారు. పంట దిగుబడి కూడ 8శాతం పెరుగుతుందన్నారు. నానోయూరియాతో పర్యావరణానికి కూడ మేలవుతుందని తెలిపారు. నానో యూరియా తక్కువ పరిమాణంలో అవసరం కాబట్టి రవాణా నిల్వ ఖర్చులు తగ్గుతాయని, అలాగే తక్కువ ఎరువును వాడటం వలన రైతులకు డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. నానో యూరియాతో పంటల నాణ్యత కూడ మెరుగుపడుతుందన్నారు. రైతులు సాధ్యమైనంతవరకు సాంద్రాయెరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని, లాభదాయకమైన, పర్యావరణహితమైన నానో యూరియా వాడకోవాలని సూచించారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

వైరా, జూలై 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. చెరుకుమల్లి కుటుంబరావు అధ్యక్షతన మంగళవారం వైరాలో సీపీఎం డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. వైరా మునిసిపాలిటీ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, దుగ్గి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, మచ్చా మణి, దొంతెబోయిన నాగేశ్వరరావు, చింతనిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు, కె.నరేంద్ర, అంబటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రచన పోటీల్లో టేకులపల్లి విద్యార్థి ప్రతిభ



బహుమతులు పొందిన తేజశ్విని, హర్షిత

టేకులపల్లి, జూలై 15 (ఆంధ్రజ్యోతి): కొత్తగూడెం పట్టణంలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి కామిక్ రచన పోటీల్లో టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని మల్లు తేజశ్విని ప్రథమ బహుమతి, శాగంటి హర్షితలు కన్సోలేషన్ బహుమతులు సాధించారు. గెలుపొందిన విద్యార్థులకు అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్ నగదు బహుమతులు అందజేశారు. టేకులపల్లిలో మంగళవారం పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం.మోహన్‌రావు, ఉపాధ్యాయులు, ఎంఈవో జగన్‌లు వారిని అభినందించారు.

రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

కొణిజర్ల, జూలై 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లను రాజకీయాలకు అతీతంగా అర్హులందరికి ఇవ్వాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటి సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని సింగరాయపాలెం గ్రామంలో సీపీఎం గ్రామ కార్యదర్శి షేక్ అప్జల్ అధ్యక్షతన జరిగిన బేగ్ నాగుల్‌మీరా 18వ వర్థంతిసభలో వారు పాల్గొని మాట్లాడారు. నాగుల్‌మీరా ఈ ప్రాంత ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారని, నేటి యువత అటువంటి అమరవీరులను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసమస్యలపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అలాగే కేంద్రం విధానాలపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు.

హైవే పనులను అడ్డుకున్న అన్నదాతలు



పనులను అడ్డుకుని నిరసిస్తున్న రైతులు

వైరా, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కనకగిరి సిరిపురం రైతులు మంగళవారం గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను అడ్డుకున్నారు. తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు అవసరమైన అండర్‌పాస్ వంతెనలను నిర్మించకుండా ఇబ్బంది పెడుతున్నారని, గతంలో ఇచ్చిన హామీలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ధ్వజమెత్తారు. గతంలో కూడా ఇదే సమస్యపై పనులను అడ్డుకున్నప్పుడు రైతుల అవసరాల మేరకు వంతెనలు నిర్మిస్తామని హామీ ఇచ్చిన గ్రీన్‌ఫీల్డ్ హైవే అధికారులు తమ ఇష్టానుసారం ఎక్కువ తక్కువతో ఇరుకు వంతెనలు నిర్మిస్తున్నారని, ఫలితంగా తమ పంటల ఉత్పత్తులను తీసుకురావడానికి కనీసం ట్రాక్టర్ కూడా వెళ్లే పరిస్థితులు లేవని రైతులు నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించేవరకు పనులు జరగనివ్వబోమని స్పష్టం చేశారు. రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు రైతులకు సంఘీభావం తెలిపారు.

గోదావరి జలాల రాకతో రైతుల్లో సంబరాలు



గంగమ్మ తల్లికి పూజలు చేస్తున్న చందర్‌రావు, రైతులు

కల్లూరు, జూలై15 (ఆంధ్రజ్యోతి) సాగర్ ఎడమకాల్వ ద్వారా గోదావరి జలాలు కల్లూరుకు మంగళవారం చేరటంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ ప్రాంతానికి చెందిన రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కల్లూరు సమీపాన కప్పలబంధం సాగర్‌కాల్వపై 73 కిమీ వద్ద జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పసుమర్తి చందర్‌రావు సమక్షంలో పలు గ్రామాలకు చెందిన రైతులు గంగమ్మ తలికి కుంకుమ, పసుపుతో కాల్వలో పూలు చల్లి పూజలు చేశారు. ఈ సందర్భంగా రైతాంగాం పక్షాన కాంగ్రెస్ నాయకుడు పసుమర్తి చందర్‌రావు విలేకరులతో మాట్లాడారు. సాగునీటి ఎద్దడితో ఈ వానాకాలం సాగు చేసిన వరిపైరు ఎండిపోతున్నందున రైతులకు తీవ్రంగా నష్టం పోవాల్సి వస్తుందని, పెట్టుబడులు కూడా పెద్దమొత్తంలో పెట్టారని చెప్పారు. వర్షాలు గత నెల రోజుల నుంచి కురవకపోవటంతో సాగుచేసిన వరినారు మడులతో పాటుగా వేసిన నాట్లు కూడ నీటి ఎద్దడితో పోలాలు నెర్రలు ఇచ్చి ఎండిపోతున్నాయి.ని చెప్పారు. దీంతో ఈ ప్రాంత రైతాంగం తరుపున తాము రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయిల దృష్టికి తీసుకోరాగ వారు ప్రభుత్వంతో సంప్రదించి ముందుగా సీతారామ ప్రాజెక్టు ద్వారా, సాగర్ కాల్వకు నీరు విడుదలతో పాటుగా పాలేరు నుంచి కూడ సాగర్ నీరు విడుదల చేసి ఈ ప్రాంత రైతులను ఆదుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి అదుకునే ప్రభుత్వమని అన్నారు. వానాకాలం సీజన్‌లో సాగు చేసిన వరిపైరు వేలా ఎకరాల్లో ఎండిపోతున్న సమయంలో రైతులు దిగాలు పడగా జిల్లా మంత్రులు తుమ్మల, పొంగులేటిలు స్పందించి సాగర్ ఎడమకాల్వ ద్వారా సాగునీరు కల్లూరు సర్కిల్‌కు సాగునీరు అందించి పంటలకు ప్రాణం పోశారన్నారు. సాగర్ కాల్వ ద్వారా సాగు నీరు అందించి కష్ట కాలంలో రైతులను ఆదుకున్న మంత్రులకు, ఎమ్మెల్యే రాగమయికి రైతాంగం పక్షాన కృతజ్ఞతులు తెలిపారు. ఈ సందర్భంగా సాగునీరు సక్రమంగా ఆయకట్టు చివరి భూముల వరకు చేరేలా జలవనరులశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలిని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పీటీసీ కోఅప్షెన్ సభ్యుడు యస్‌కె యాఖుబ్‌అలీ, బంకా బాబు, దామాల రాజు, పాపబత్తిని నగేష్, యాసా శ్రీకాంత్, ఎనుముల రాము, కుంచాల గురవయ్య, బాల నాగేశ్వరరావు, కళ్యాణపు వెంటేశ్వరావు, జిల్లేళ్ల భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

24న వైరాలో టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభ

వైరా, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఈనెల 24న వైరాలో ఖమ్మంజిల్లా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) యూనియన్ మహాసభ నిర్వహిస్తున్నామని సంఘం నాయకులు తెలిపారు. మంగళవారం వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో ఈ మహాసభల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. 24న జరిగే జిల్లా మహాసభలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అలాగే ఐజేయూ జాతీయ, రాష్ట్ర ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఏనుగు వెంకటేశ్వరరావు, వనం వెంకటేశ్వరావు, స్థానిక యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతుల్లో ఆనందం

» వైరా ఆయకట్టుకు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

వైరా, జూలై 15 (ఆంధ్రజ్యోతి): పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులు ఆనందంగా ఉన్నారని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. వైరా రిజర్వాయర్ ఆయకట్టుకు మంగళవారం పూజల నడుమ ఎమ్మెల్యే నీటిని విడుదల చేశారు. కుడికాల్వ లాకులు ఎత్తి నీటి సరఫరాను ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్‌చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు కట్ల రంగారావు, నూతి సత్యనారాయణతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషిచేస్తుందని తెలిపారు. రిజర్వాయర్ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా జూలైలోనే ఖరీఫ్ సాగుకు నీరు విడుదల చేశామని రైతులు ఈ నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, నీటిపారుదలశాఖ డీఈ పి.శ్రీనివాస్, వైరా, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, వడ్డే నారాయణరావు, పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతరాములు, ఏఎంసీ మాజీ చైర్మన్ బీడీకే.రత్నం, నాయకులు దొబ్బల సౌజన్య, బొళ్ల గంగారావు, మట్టూరి వెంకటేశ్వరరావు, పమ్మి అశోక్, పణితి శ్రీను, చప్పిడి వెంకటేశ్వరరావు, ధార్న రాజశేఖర్ పాల్గొన్నారు.

ఏన్కూరు, జూలై 15 (ఆంధ్రజ్యోతి): గోదావరి జలాలతో వైరా నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే తన జీవిత ఆశయమని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. మంగళవారం ఎర్రబోడుతండా సమీపంలోని లాకుల ద్వారా వైరా రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏన్కూరు రాజీవ్ లింక్‌కెనాల్ పూర్తిగా విజయవంతమయిందన్నారు. అనంతరం స్థానిక కమ్మవారి కళ్యాణ మండపంలో ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రానున్న, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. విబేధాలు మాని నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.

అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్లు

అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరుచేయిస్తానని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ భరోసా ఇచ్చారు. సోమవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు తిమ్మరావుపేట, మరసకుంట, రాయమాదారం, మూలపోచారం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, బొర్ర రాజశేఖర్, జిల్లా పార్టీ మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సొసైటీ చైర్మన్‌శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయికుమార్ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్రకుమార్, ఏబ్లాక్ అధ్యక్షుడు వేముల కృష్ణప్రసాద్, మండల నాయకులు మేడ ధర్మారావు, , లచ్చిరాంనాయక్, తదితరులు పాల్గొన్నారు.

దేశ సంపదను దోచి పెడుతున్నారు

» అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉదయగిరి

కొణిజర్ల, జూలై 15 (ఆంధ్రజ్యోతి): దేశంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు, బహుళజాతి కంపెనీలకు దోచిపెడుతోందని అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉదయగిరి విమర్శించారు. మంగళవారం కొణిజర్లలో జరిగిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఖమ్మంజిల్లా కార్యదర్గసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 19న ఇల్లందు పట్టణంలో రాజ్యాంగహక్కులకై పోరాడుదాం, ఆదివాసుల హక్కులను రక్షించుకుందాం అనే అంశంపై అరుణోదయ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సుకు జిల్లాలోని కళాకారులు అధికసంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వం సామాన్యప్రజలపై పన్నుల భారాన్ని మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అటవి సంపదపై కన్నేసిన కంపెనీల కోసం ఆదివాసులపై కేంద్రం దమనకాండను కొనసాగిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బానోతు కిషన్, శ్రీకాంత్, లక్ష్మక్క, నాగయ్య, గడ్డం మహేష్, నాగేశ్వరరావు, కిషోర్, శాంతి పాల్గొన్నారు.

బ్యాక్టీరియాపై రైతులకు అవగాహన

వైరా, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సోమవరంలో మంగళవారం భాస్వరం కరిగించే బ్యాక్టీరియా గురించి రైతులకు మండల వ్యవసాయశాఖ అధికారి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. వరిసాగుచేసిన రైతుల పైర్లలో పీఎస్‌బీని ఇసుకలో కలిపి చల్లటంపై అవగాహన కల్పించారు. భూమిలో నిల్వ ఉండే లభ్యం కాని స్థితిలో ఉన్న భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందించేవిధంగా పని చేసే బ్యాక్టీరియా గురించి రైతులకు వివరించారు. రసాయనిక డీఏపీ వాడకాన్ని తగ్గించి భూమిలో నిల్వ ఉన్న భాస్వరాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఏఈవోలు రాజేష్, వాసంతి, కీర్తి, రైతులు గొల్లపూడి హరినాథ్‌బాబు, వెంకటేశ్వరరావు, కొల్లి శ్రీనివాసరావు, నర్సింహారావు, హన్మంతరావు, మేడిశెట్టి కృష్ణ పాల్గొన్నారు.

బ్రెయిన్‌స్ట్రోక్‌తో అంగన్‌వాడీ కార్యకర్త మృతి

» నివాళులర్పించిన సీడీపీవో



జ్యోతి (ఫైల్)

బోనకల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిరునోముల గ్రామంలోని అంగన్‌వాడీ-2 సెంటర్లో టీచర్‌గా పని చేస్తున్న ఎం. జ్యోతి బ్రెయిన్ స్ట్రోక్‌తో సోమవారం అర్థరాత్రి మృతి చెందారు. ఆమెకు భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. మృతదేహాన్ని మంగళవారం ఐసీడీఎస్ సీడీపీవో బాల త్రిపుర సుందరి, సూపర్‌వైజర్ రమాదేవి, సహచర సిబ్బంది సందర్శించి నివాళులర్పించారు. ఆమె కుటుంబానికి రూ. 20 వేల నగదు సాయం అందించారు.